జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 03 విశాఖపట్నం శుక్రవారం 17 సెప్టెంబరు 2021 8 పేజీలు వెల : 5.00

పలు కీలక నిర్ణయాలకు ఏపీ కేబినెట్ ఆమోదం

అమరావతి,సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: పలు నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సమావేశ మందిరంలో గురువారం రాష్ట్ర మంత్రివర్గ భేటీ జరిగింది. ఈ సమావేశంలో 39 అంశాలపై కేబినెట్ చర్చించింది. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అవి..

మంత్రి మండలి సమావేశం – ముఖ్యమైన నిర్ణయాలు

1.ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్‌లో రుణాలు తీసుకున్న వారికి వన్‌టైం సెటిల్‌మెంట్ పథకాన్ని ఆమోదించిన రాష్ట్ర మంత్రివర్గం

వన్‌టైం సెటిల్‌మెంట్‌లో చెల్లింపులు చేసిన పూర్తి హక్కులను దాఖలు పరచనున్న ప్రభుత్వం

వడ్డీరేట్లు, ప్రిన్సిపల్ అమౌంట్ల భారం తదితర అంశాలు కారణంగా దీర్ఘకాలంలో పెండింగులో బకాయిలు

వీరికి ఊరటనిచ్చేలా వన్‌టైం సెటిల్‌మెంట్‌ను తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి రుణాలు పొందిన వారిలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు రూ.10వేలు, మున్సిపాల్టీకి చెందిన వారు రూ.15వేలు, అర్బన్ ప్రాంతాలకు చెందిన వారు రూ.20వేలు చెల్లింపును వన్‌టైం సెటిల్‌మెంట్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం

అలాగే హౌసింగ్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుని, ఒకవేళ ఆ ఇల్లు ఎవరికైనా అమ్మిన పక్షంలో.. ప్రస్తుతం ఆ ఇంటిని కొనుగోలుచేసిన, అర్హత ఉన్నవారు గ్రామీణ ప్రాంతాలలో రూ. 20వేలు, మున్సిపాల్టీల్లో రూ.30వేలు, కార్పొరేషన్‌లలో రూ.40వేలు వన్ టైం సెటిల్ మెంట్ కింద కడితే సరిపోతుంది.

అలాగే హౌసింగ్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకోకుండా ఇల్లుకట్టుకుంటే.. వారికి ప్రభుత్వం ఉచితంగా హక్కులు కల్పిస్తుంది.

వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా దాదాపు 46 లక్షలమందికిపైగా లబ్ధి పొందుతారు.

పేదలందరికీ ఇళ్లు లబ్ధిదారులైన అక్కచెల్లెమ్మలకు పావలా వడ్డీ కింద రూ.35వేల చొప్పున రుణాలు

అదనపు ఆర్థిక సహాయం కింద రుణాలు

తొలి దశలో 15,60,227 ఇళ్ల నిర్మాణం

ఇళ్లపట్టాలు, ఇళ్ల నిర్మాణం రూపేణా అక్కచెల్లెమ్మల ఒక్కొక్కరి చేతిలో దాదాపు రూ.4-5 లక్షల ఆస్తి

దీనిపై 3 శాతం స్వల్ప వడ్డీకి రుణాలు

మిగతా వడ్డీని భరించనున్న రాష్ట్ర ప్రభుత్వం

ఈ పథకానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

(మిగతా 2లో..)

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు...

హైకోర్టు గ్రీన్ సిగ్నల్

అమరావతి,సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేసింది. కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించుకోవచ్చని డివిజన్ బెంచ్ తెలిపింది. గురువారం ఉదయం ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ అరూప్‌కుమార్ గోస్వామి, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను హైకోర్టు సమర్థించింది. ఈ ఏడాది ఏప్రిల్ 8న 515 జెడ్పీటీసీ, 7220 ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 10న కౌంటింగ్ నిర్వహించాల్సి ఉండగా హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులతో వాయిదా పడింది. మొదటి నుంచి ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది.

(మిగతా 2లో..)

ఇద్దరు రిటైర్డ్ ఐఏఎస్‌లకు నాన్ బెయిలబుల్ వారెంట్

హైదరాబాద్,సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో ఇద్దరు రిటైర్డ్ ఐఏఎస్‌లకు సీబీఐ, ఈడీ కోర్టు వారెంట్‌ను జారీ చేసింది. రాంకీ కేసులో విచారణకు హాజరుకాని జి.వెంకట్రామిరెడ్డి, రాజగోపాల్‌పై సీబీఐ, ఈడీ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది. ఈడీ కేసుల విచారణపై సుప్రీంకోర్టుకు వెళ్తామన్న విజయసాయిరెడ్డి అభ్యర్థనపై ఈడీ మరోసారి అభ్యంతరం వ్యక్తం చేసింది. స్టే లేనందున విచారణకు షెడ్యూల్ ఖరారు చేయాలని కోర్టును ఈడీ కోరింది. వాన్‌పిక్, దాల్మియా, జగతి పబ్లికేషన్స్, రాంకీ కేసుల విచారణను కోర్టు ఈనెల 28కి వాయిదా వేసింది.

బ్యాడ్ బ్యాంకులకు ప్రభుత్వ హామీ

నిర్మల సీతారామన్

న్యూఢిల్లీ,సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: బ్యాడ్ బ్యాంకులు జారీ చేసే సెక్యూరిటీ రిసీప్ట్స్‌కు ఐదేళ్ళపాటు ప్రభుత్వ హామీ ఇవ్వడానికి కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్ఏఆర్‌సీఎల్) జారీ చేసే సెక్యూరిటీ రిసీప్ట్స్‌కు రూ.30,600 కోట్ల వరకు ఐదేళ్ళపాటు ప్రభుత్వ హామీ ఇవ్వడానికి ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఎన్ఏఆర్‌సీఎల్‌నే బ్యాడ్ బ్యాంక్ అంటారు. ఏదైనా ఫైనాన్షియల్ అసెట్‌లో అవిభాజ్యమైన హక్కు లేదా ఆసక్తిని తెలియజేసేదే సెక్యూరిటీ రిసీప్ట్. ఇబ్బందుల్లో ఉన్న ఫైనాన్షియల్ అసెట్స్‌ను బ్యాడ్ బ్యాంకు కొంటుంది. 15 శాతం నగదు రూపంలో చెల్లించి, మిగిలిన 85 శాతం సెక్యూరిటీ రిసీప్ట్స్ రూపంలో ఇస్తుంది. గడచిన ఆరు ఆర్థిక సంవత్సరాల్లో బ్యాంకులు రూ.5,01,479 కోట్లు రాబట్టినట్లు

(మిగతా 2లో..)

నిరుద్యోగుల తరపున పోరాడతాం: చంద్రబాబు



అమరావతి,సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: నిరుద్యోగుల సమస్యలపై టీడీపీ పోరాటం చేస్తుందని మాజీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబును ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట కమిటీ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని బాబుకు విన్నవించారు.చంద్రబాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులను అన్ని విధాలా ఆదుకున్నామని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ఒక బూటకమని విమర్శించారు. లక్షల ఉద్యోగాల ఇచ్చామని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు తాము అన్ని విధాలా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

కీచకుడు హంతం...

వరంగల్, సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: సైదాబాద్ చిన్నారి అత్యాచారం, హత్యకేసు నిందితుడు రాజు ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్-ఘట్కేసర్ మార్గంలో స్టేషన్ ఘన్‌పూర్ వద్ద రైలు పట్టాలపై రాజు మృతదేహం కనిపించింది. చేతిపై ఉన్న టాటూ ఆధారంగా రాజు మృతదేహాన్ని గుర్తించారు. 8 రోజులుగా రాజు కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. పంచనామా అనంతరం రాజు మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సీపీ తరుణ్ జోషి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ రాజారాం బ్రిడ్జి నంబరు-436 వద్ద రాజు తిరిగాడని.. కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడినట్లు రైల్వే కార్మికులు చెప్పినట్లుగా సీపీ వెల్లడించారు.రాజు మృతదేహాన్ని ముందుగా గమనించిన రైల్వే కార్మికులు డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా నిందితుడు రాజుగా పోలీసులు గుర్తించారని చెప్పారు. హైదరాబాద్‌లోని సింగరేణి కాలనీలో తోటిపిల్లలతో కలసి ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారికి గురువారం (సెప్టెంబర్ 9) చాక్లెట్ ఆశ చూపి తీసుకెళ్లి నిందితుడు రాజు అత్యాచారం చేసిన సంగతి తెలిసిందే.చిన్నారి తల్లిదండ్రులు నల్లగొండ జిల్లా దేవరకొండ సమీప తండాకు చెందిన గిరిజన కుటుంబం. బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి సింగరేణి కాలనీలో నివసిస్తోంది. ఈ సమయంలోనే ఈ దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఇక ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు సంఘాలు, సామాజికవేత్తలు నిరసనలు తెలిపారు. హైదరాబాద్ పోలీసులు ఈ కేసులో నిందితుడైన రాజు ఆచూకీ తెలియజేసిన వారికి రూ.10 లక్షలు రివార్డు ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. నిందితుడు రాజు కోసం పోలీసులు బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చేపట్టారు.

(మిగతా 2లో..)

స్నేహా

గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు 12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.

2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.

3.స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.

4.స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.

5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.

6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.

7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.

8. అంబేద్కర్ టీవీ (మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.

9. రైతు ఉత్పత్తి సంస్థ (ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.

10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే (డోర్ స్టెప్) అందించడం.

11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.

12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల (హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.

14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.

15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

ఉత్తమ ఇంజనీర్ గా ఎంపికైన టి.రవి కుమార్‌కు ప్రశంసాపత్రం అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

నందిగామసెప్టెంబర్16ప్రజాపాలనప్రతినిధి: పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యుడు డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని ఉత్తమ ఇం జనీర్ గా ఎంపికైన టి రవి కుమార్ మర్యాదపూ ర్వ కంగా కలిసి ,గౌరవ ఎమ్మెల్యే చేతుల మీదగా ఉత్తమ సేవా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంజనీర్ల దినోత్సవ వేడు కల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ పనితీరు కనబర్చిన ఇంజనీర్ లను ఎంపిక చేసి ప్రభు త్వం తరఫున వారికి ఉత్తమ సేవ ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు ,అందులో భా గంగా కంచికచర్ల మండలానికి సంబంధించిన అసిస్టెం ట్ ఇంజనీర్ టి రవి కుమార్ ఉ త్తమ ఇంజనీర్ గా ఎం పికవ్వడం అభినందనీయమన్నారు ,విధినిర్వహణ లో అంకితభావంతో పని చేస్తూ విశిష్ట పురస్కారాన్ని అందుకున్న అసిస్టెంట్ ఇంజనీర్ టి రవి కుమార్ ను శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు దుశ్శాలువతో సన్మానించారు.

ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని కలిసిన విశాఖ అటవీశాఖ అధికారులు, సిబ్బంది

విశాఖపట్నంసెప్టెంబర్16ప్రజాపాలనప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ మొం డితోక అరుణ్ కుమార్ గారు విశాఖపట్నం పర్యటన లో ఉండగా స్థానిక అటవీశాఖ కార్యాలయంలో అట వీ అభివృద్ధి సంస్థ అధికారులు ,సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ అ టవి శాఖ అభివృద్ధి ప్రతి ఒక్కరుకృషి చేయాలని ,ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలకు –ఆశయాలకు అనుగుణంగా అందరం కలసి సమన్వ యంతో పనిచేస్తూ అటవీ అభివృద్ధి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం స్థానిక వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు డా క్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని మర్యాదపూ ర్వ కంగా కలిశారు.

సైదాబాద్ చిన్నారి కేసు నిందితుడు రాజు ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

గాలింపులో భాగంగా నిందితుడు రాజు స్నేహితుడు పోలీసులకు దొరికాడు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ అదుపులో నిందితుడు రాజు స్నేహితుడు దొరికాడు. పోలీసులు సీసీ ఫుటేజ్ పరిశీలించగా రాజు ఎల్బీనగర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లినట్లు గుర్తించారు. అయితే రాజుకు తోడుగా ఎల్బీనగర్ వరకు అతడి స్నేహితుడు వచ్చాడు. సీసీ ఫుటేజ్‌లో అతడు కూడా కనిపించాడు. అనంతరం ఎల్బీనగర్ నుంచి రాజు ఒంటరిగా వెళ్లారు. అయితే పారిపోయే ముందు రాజు ఎల్బీనగర్‌లో ఆటో దొంగతనానికి యత్నించాడు. ఆటో డ్రైవర్ అప్రమత్తతో రాజు పరారయ్యాడు. అక్కడి నుంచి నాగోల్ వరకు బస్సులో వెళ్లాడు. నాగోల్‌లోని ఓ వైన్ షాప్ వద్ద మద్యం సేవించి అటు నుంచి బస్సులో ఉప్పల్ వెళ్లాడు. అక్కడి నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్లినట్లుగా పోలీసులు గుర్తించారు.

బ్యాడ్ బ్యాంకులకు ప్రభుత్వ హామీ

(మొదటి పేజీ తరువాయి)

నిర్మల సీతారామన్ చెప్పారు. 2018 మార్చి నుంచి రాబట్టినది దీనిలో రూ.3.1 లక్షల కోట్లు అని చెప్పారు. భూషణ్ స్టీల్, ఎస్సార్ స్టీల్ వంటి రిటన్–ఆఫ్ అసెట్స్ నుంచి రూ.99,000 కోట్లు రాబట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ హామీ వల్ల బ్యాడ్ బ్యాంకుకు తమ అసెట్స్‌ను అమ్మడానికి రుణదాతల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ)ల నిర్వహణ కోసం ఇండియా డెట్ రిజల్యూషన్ కంపెనీని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కంపెనీలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇతర ప్రభుత్వ యాజమాన్యంలోని ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు వాటా ఉంటుందన్నారు. ప్రైవేటు రంగ బ్యాంకులకు కూడా కొంత వాటా ఉంటుందని తెలిపారు. బ్యాంకింగ్ రంగం మెరుగుపడటం కోసం 2014 నుంచి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ బోర్డ్ బ్యూరో ఏర్పాటు, కీలక పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు, ప్రణాళికాబద్ధమైన విలీనాలు వంటివాటిని అమలు చేశామన్నారు. ఎన్‌ఏఆర్‌సీఎల్ ఏర్పాటు, వివిధ ఇతర చర్యల ద్వారా ఇండియన్ బ్యాంకింగ్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిగా దృష్టి పెట్టామన్నారు. ఇండియన్ బ్యాంకింగ్ రంగం 2015లో తమవైపు ట్విన్ బ్యాలెన్స్ షీట్ ప్రాబ్లమ్‌తో చూసేదని గుర్తు చేశారు. స్ట్రెస్డ్ అసెట్స్ సమస్యను పరిష్కరించేందుకు ఇప్పుడు ఓ మార్గం ఏర్పడిందని చెప్పారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు... హైకోర్టు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై హైకోర్టు డివిజన్ బెంచ్‌ని ఎస్ఈసీ ఆశ్రయించింది. డివిజన్ బెంచ్ ఉత్తర్వుల మేరకే జడ్పీటీసి, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించామని ఎస్ఈసీ తెలిపింది. మళ్లీ ఎన్నికలు నిర్వహించడం ఈ పరిస్థితులలో అసాధ్యంతో పాటు కోట్లాది రూపాయిలు వృధా అవుతాయని ఎస్ఈసీ పేర్కొంది. నేడు హైకోర్టు.. కౌంటింగ్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో న్యాయ పరమైన చిక్కులు తొలిగాయి. దీంతో కౌంటింగ్ ప్రక్రియకు ఎస్ఈసీ కసరత్తు ప్రారంభించింది.

రాష్ట్ర వ్యాప్తంగా రైతు కోసం తెలుగుదేశం కార్యక్రమం: తాతయ్య

జగ్గయ్యపేటసెప్టెంబర్16(ప్రజా పాలనప్రతినిధి) : రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు, చంద్రబాబు నా యుడు పిలుపు మేరకు టిడిపి జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నివా సంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తాత య్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతు కోసం తె లుగుదేశం అనే కార్యక్రమాన్ని చేస్తున్నాం జగ్గయ్య పేట నియోజకవర్గంలో 18వ తేదీన పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామంలో రైతు కోసం తె లుగుదేశం పార్టీ అనే కార్యక్రమాన్ని రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఆరోజు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రై తులకు అండగా ఉన్నారో, ఈ రోజు రైతు వ్యతిరేక ప్రభుత్వం ఏదైతే ఉందో ఆ విషయం మీద రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి మెమోరాండం ను స్థానిక తహసి ల్దార్ కు అందజేయడం జరుగుతుంది అని తాతయ్య అన్నారు,ప్రత్యేకంగా రైతు భరోసా అనే కార్యక్రమాన్ని ఒక్కసారి ఆలోచిస్తే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆరు వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 7500 రూపాయలు ఇ స్తూ రైతు భరోసా అని ఎంతో గొప్పగా చెబుతున్నారు ఆ నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉ న్నప్పుడు వేల కోట్ల రూపాయలు రైతు రుణ మాఫీ చేయడం జ రిగింది,తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ట్రాక్ట ర్ల కావచ్చు వ్యవసాయ పనిముట్లు కావచ్చు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరిగింది అని తాతయ్య అన్నారు. ఆరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉ న్నప్పుడు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంది ఈరోజు ఈ వైయస్సార్ ప్రభుత్వం రైతులకు పూర్తిగా వ్యతిరేక ప రిపాలన జరుగుతుంది ప్రభుత్వానికి వ్యతిరేకంగా అ ధికారులకు నిరసన తెలియజేసి రైతులను ఆదుకో వాలని కోరుతూ పెనుగంచిప్రోలు లో 18 వ తారీఖున ర్యాలీ చేస్తున్నామని తాతయ్య తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, వేమ వెంకటేశ్వర్లు, కట్టా నరసింహారావు, చింతల సీతారామయ్య, వడ్లమూడి రాంబాబు, మైనేని రాధాకృష్ణ, ము ల్లంగి రామకృష్ణారెడ్డి, గడ్డం యేసుబాబు, షేక్ ఖా సిం, గుండ్ల కృష్ణారావు, అడుసుమల్లి ప్రభాకర్రావు,సాం బశివరావు, అప్పారావు, చెరుకూరు వాసుదేవరావు, లింగయ్య, వేద్రాద్రి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

పలు కీలక నిర్ణయాలకు ఏపీ కేబినెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

3. నవరత్నాల అమలులో మరో కార్యక్రమం

రెండో విడత ఆసరాకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్

2021–22 గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాలకు ఆసరా వర్తింపు

నేరుగా మహిళల చేతిలో పెట్టనున్న ప్రభుత్వం

ఏప్రిల్ 11, 2019 నాటికి బ్యాంకుల్లో ఉన్న డ్వాక్రా రుణాల మొత్తాన్ని నాలుగు విడతల్లో అందిస్తామంటూ హామీ

మొత్తంగా రూ. 27,168.83 కోట్లను 4 దఫాలుగా అక్కచెల్లెమ్మల చేతిలో పెడుతున్న ప్రభుత్వం

ఈ డబ్బును మహిళల సుస్థిర ఆర్థిక ప్రగతికి వినియోగించేలా పలు బహుళజాతి, పెద్ద కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని ఉపాధి మార్గాలు చూపుతున్న ప్రభుత్వం

ఇప్పటికే ఒక విడత ఆసరా చెల్లింపు

దాదాపు 8లక్షలకు పైగా గ్రూపులకు రూ.6,318 కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల చేతిలో పెట్టిన ప్రభుత్వం

రెండో విడతలో రూ.6,470 .76 కోట్లను చెల్లించనున్న ప్రభుత్వం

వీటిని అన్‌ఇంకబర్డ్ ఖాతాల్లో వేయనున్న ప్రభుత్వం

రెండేళ్లలో ఒక్క ఆసరా ద్వారానే రూ.12,788 కోట్లకుపైగా ఖర్చుచేసిన ప్రభుత్వం

మొదటి విడతలో సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన గ్రూపులకు రెండు విడతలూ కలిపి ఒకే సారి ఇవ్వనున్న ప్రభుత్వం

ఆసరా, చేయూతలపై మహిళల్లో అవగాహన, చైతన్యానికి, సాధికారిత దిశగా అడుగుల వేయించే మార్గంలో చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేసేందుకు 10రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్న ప్రభుత్వం

4. ఆస్పత్రులు, స్కూళ్లలో చేపడుతున్న నాడు - నేడు కార్యక్రమాలకు సహాయం అందించిన దాతల పేర్లు పెట్టేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

దీనికి సంబంధించిన విధివిధానాలకు కేబినెట్ అంగీకారం

కనెక్ట్ టు ఆంధ్రా కార్యక్రమం కింద నాడు - నేడు కోసం ముందుకు వచ్చిన దాతలు

రూ. 50 లక్షలు ఇస్తే శాటిలైట్‌ఫౌండేషన్ స్కూలుకు పేరు, రూ.1 కోటి దానం చేస్తే ఫౌండేషన్ స్కూలుకు, రూ.3 కోట్లు ఇస్తే హైస్కూల్‌కు దాతల పేర్లు

రూ.1 కోటిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, రూ. 5 కోట్లు ఇస్తే సీహెచ్‌సీకి, రూ.10 కోట్లు ఇస్తే ప్రాంతీయ ఆస్పత్రికి దాతల పేర్లు పెడతామన్న ప్రభుత్వం

ఒక కాలేజీలో కాని, స్కూళ్లోకాని క్లాస్‌రూం, అదనపు క్లాస్‌రూం, హాస్టల్, లైబ్రరీ, గ్రామంలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణానికి అయ్యే ఖర్చును నూటికి నూరుశాతం దానం చేస్తే సంబంధిత నిర్మాణాలకు 20 ఏళ్లపాటు దాతల పేర్లు పెడతామంటూ విధివిధినాల్లో పేర్కొన్న ప్రభుత్వం

5.డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ 1940 చట్టం సవరణకు కేబినెట్ ఓకే

కల్తీలు, నకిలీలను అడ్డుకునేందుకు చట్ట సవరణ

తప్పిదాలకు పాల్పడితే లైసెన్స్‌ల రద్దు, భారీ జరిమానాలు

6.విశాఖ జిల్లా అరుకు మండలం మజ్జివలస గ్రామంలో ఏకలవ్య మోడల్‌స్కూల్ నిర్మాణం కోసం 15ఎకరాల ప్రభుత్వ భూమిని గిరిజన సంక్షేమ శాఖకు బదలాయించేందుకు కేబినెట్ ఓకే

7. చిత్తూరు జిల్లా యాదమర్రి మండలం, యాదమర్రి గ్రామంలో 2.56 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఐఓసీఎల్, టెర్మినల్ నిర్మాణం కోసం ఎకరా రూ.30లక్షల చొప్పున కేటాయించేందుకు కేబినెట్ ఓకే

8. వైయస్సార్ జిల్లా, రాయచోటి మండలం మాసాపేట గ్రామంలో యోగివేమన యూనివర్సిటీ పీజీ సెంటర్ ఏర్పాటుకోసం 53.45 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం.

9.గుంటూరు వెస్ట్ మండలం అడవి తక్కెళ్లపాడులో షటిల్ బ్యాడ్మింటన్ అకాడమీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కోసం 2 ఎకరాల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎకరా రూ.1.2కోట్లకు ఇచ్చేందుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్

10. గుంటూరు జిల్లా చిలకలూరి పేట మండలం ఎడవల్లిలో 223 ఎకరాల భూమి ఏపీఎండీసీకి కేటాయింపు.

11. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి అర్బన్ మున్సిపాల్టీ పరిధిలో 31 సెంట్లను కమ్యూనిటీ హాలు, విద్యాసంస్థ నిర్మాణానికి మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయిస్తూ నిర్మాణం.

12. శ్రీశైలంలో శ్రీశైల జగద్గురు పండితారాధ్య సేవాసమితి ట్రస్ట్‌కు 10 ఎకరాల భూమి 33 ఏళ్ల లీజుకు

గజం రూ.10ల చొప్పున కేటాయింపు

ప్రతి మూడేళ్లకు 30శాతం పెరగనున్న లీజు

స్కూల్, అన్నదాన సత్రం, ఆస్పత్రిల నిర్మాణానికి భూమి కేటాయింపు.

13.ఏపీ ఫాస్టర్ కేర్ గైడ్‌లైన్స్ 2021కి కేబినెట్ ఆమోదం

జువనైల్ జస్టిస్ చట్టం 2015 కింద మార్గదర్శకాలు

తల్లిదండ్రులు శారీరక, మానసిక అనారోగ్యంతో ఉండి, పిల్లల సంరక్షణ చేపట్టలేని స్థితిలో ఉన్న వారి పిల్లలను సంరక్షకులకు అప్పగించే విషయంలో మార్గదర్శకాలు

సంరక్షకుల సమర్థత, ఉద్దేశం, సామర్థ్యం, పిల్లల సంరక్షణ లో వారి అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవాలంటున్న మార్గదర్శకాలు

14. నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు మైక్రోసాఫ్ట్ కార్యక్రమానికి కేబినెట్ ఆమోదం

దాదాపు రూ.30.79 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 300 కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల్లో 40 సర్టిఫికేషన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్న మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

ఈ ప్రాజెక్ట్ అమలుకు మానిటరింగ్, ఎవల్యూషన్ కమిటీని కూడా ఏర్పాటుచేయనున్న ప్రభుత్వం

15.రాయలసీమ కరవు నివారణ లో భాగంగా హంద్రీనీవా సుజలస్రవంతి ఫేజ్–2లో భాగంగా పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌ను 79.6 కి.మీ. నుంచి 220.35 కి.మీ వరకూ రూ.1929 కోట్లతో విస్తరించనున్న పనులకు ఎఫ్ఆర్‌బిఎం నిబంధనలనుంచి మినహాయింపునకు కేబినెట్ ఓకే

అత్యంత కరవు పీడిత ప్రాంతాలైన తంబళ్లపల్లి, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల్లో తాగునీటి కల్పనే లక్ష్యం.

16.ఇక మైనార్టీ వర్గాలకూ సబ్ ప్లాన్

చారిత్రక నిర్ణయమని ప్రశంసించిన కేబినెట్

ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు మైనార్టీలకు సబ్‌ప్లాన్

సూత్ర ప్రాయ నిర్ణయానికి కేబినెట్ ఆమోదం

17. వైయస్సార్ జిల్లా కాశినాయన మండలంలో లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

ఒక ఎస్సై, ఇద్దరు ఏఎస్సైలు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 21 మంది కానిస్టేబుళ్లు, 5 అవుట్‌సోర్సింగ్ పోస్టులు, 2 డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇద్దరు డ్రైవర్లు, ఒక స్వీపర్ పోస్టు మంజూరు

18. సీఐడీ డిపార్ట్‌మెంట్‌లో అడిషనల్ హోంగార్డు పోస్టులు మంజూరుకు కేబినెట్ ఆమోదం

19. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం తొగరాం గ్రామంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ మంజూరుకు కేబినెట్ ఆమోదం

20. ఏపీ స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

ఏడాది కాలానికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.1.5 కోట్లు

రాష్ట్రంలో సేంద్రియ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు కృషిచేయను న్న ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ

తొలిసారిగా రాష్ట్రంలో అందుబాటులోకి రానున్న ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ సేవలు

గతంలో ఆర్గానిక్ సర్టిఫికేషన్ కోసం దూరాభారంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి

తాజా నిర్ణయంతో రాష్ట్రంలోనే ఆర్గానిక్ సర్టిఫికేషన్

21.రాష్ట్రంలో ఖరీఫ్ సాగుపై కేబినెట్‌కు వివరాలు అందించిన అధికారులు

ఇప్పటివరకూ 84శాతం విస్తీర్ణంలో సాగు

సాధారణ వర్షపాతం 462.7 మి.మీ. కాగా, ఇప్పటివరకూ 504.9 మి.మీ వర్షపాతం నమోదు

9.1శాతం అధికంగా వర్షపాతం నమోదు

నేడు ఆత్మ గౌరవ ఉద్యమ సారథి పెరియార్ 142 వ జయంతి

డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు,
అధ్యక్షులు, గౌతమ్ బుద్ధా డెవెలప్మెంట్ ట్రస్టు



పెరియార్ ఈరోడ్ వేంకట రామస్వామి పూర్వపు మద్రాసు ప్రెసిడెన్సీలోని ఈరోడ్ పట్టణంలో 1879 వ సంవత్సరం సెప్టెంబర్ 17 వ తారీఖున జన్మించారు. ఈయన పెరియార్ గా, తంద్రై పెరియార్ గా, రామస్వామిగా, ఇ.వి.ఆర్.గా కూడా సుప్రసిద్దులుఈయన నాస్తికవాది, సంఘ సంస్కర్త. తమిళనాడులో ఆత్మగౌరవ ఉద్యమం, ద్రావిడ ఉ ద్యమ నిర్మాత. దక్షిణ భారతీయులను రాక్షసులుగా, వానరులుగా చిత్రీకరించిందంటూ రామాయణాన్ని, రాముడిని ఈయన తీవ్రంగా విమర్శించాడు. 1904లో ఈయన కాశీ లోని విశ్వనాథుడి దర్శనార్థం వెళ్ళినపుడు అచట జరిగిన అవమానంతో ఈయన నాస్తికుడిగా మారాడని చెప్తారు. హేతువాదిగా మారి హిందూ మతాన్ని అందులోని కులవ్యవస్థను అసహ్యించుకున్నాడు. మరీ ముఖ్యంగా బ్రాహ్మణ వర్గాన్ని ద్వేషించాడు. వీరి పూర్వీకులు కర్ణాటక ప్రాంతానికి చెందిన కన్నడ బలిజలు .పెరియార్‌గా సుపరిచితులైన ఈవీ రామస్వామి తమిళనాడు రాజకీయాలు, సాంస్కృతిక విధానంపై ప్రభావం ఎంతో ఉంది. కమ్యూనిస్టు నుంచి దళిత ఉద్యమం వరకు తమిళనాడులోని జాతీయవాదుల నుంచి హేతువాదుల వరకు అన్ని భావజాలాలకు సంబంధించిన వారు ఆయనను గౌరవిస్తారు. 1919లో గాంధేయవాదిగా, కాంగ్రెస్ కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన మద్యపాన నిషేధం, అంటరానితనం నిర్మూలన లాంటి గాంధీ విధానాల పట్ల ఆకర్షితులయ్యారు. హేతువాది, నాస్తికుడు, పీడిత ప్రజల తరఫున పోరాటం చేసిన పెరియార్ సామాజిక, రాజకీయ జీవితంలో అనేక మలుపులు ఉన్నాయిఈయన 1919 నుండి 1925 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉండి దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడాడు. తదనంతర కాలంలో ఈయన, ఇతని అనుచరులు దేశ స్వాతంత్ర్యం కన్నా సాంఘిక సమానత్వం కొరకు ఎక్కువగా పోరాడారు. అన్నికులాలవారికీ సమానంగా దేవాలయ ప్రవేశార్హత ఉండాలని వాదించారు. 1937 వ సంవత్సరంలో రాజాజీ నేతృత్వంలోని మద్రాస్ ప్రెసిడెన్సీ కాంగ్రెస్ ప్రభుత్వం హిందీ భాషను మద్రాసు రాష్ట్ర పాఠశాలల్లో ప్రవేశపెట్టినపుడు పెరియార్ తన జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో హిందీ వ్యతిరేకోద్యమాన్ని పెద్దయెత్తున చేపట్టి చివరికి హిందీ బోధనను విరమింపచేశాడు. తరువాత ఈయన పార్లమెంటరీ రాజకీయాల మీద విశ్వాసం కోల్పోయి జస్టిస్ పార్టీని ద్రావిడర్ కళగం అనే సామాజికోద్యమ సంస్థగా మార్చాడు. రాజకీయాలవైపు మొగ్గుచూపిన కొందరు అనుచరులు ఆయన నుండి విడిపోయి అన్నాదురై నాయకత్వంలో ద్రవిడ మున్నేట్ర కళగం (డి.యమ్.కె.) అనే పేరుతో కొత్త పార్టీ ప్రారంభించారు. ఆ తదుపరి 1969లో అన్నాదురై మరణం తర్వాత కరుణానిధి నాయకత్వంతో విబేదించిన యమ్.జి.రామచంద్రన్ డి.యమ్.కె. నుండి విడిపోయి అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఎ.ఐ.ఎ.డి.యమ్.కె.) అనే పేరుతో మరో పార్టీ స్థాపించారు. ఈ రెండు పార్టీలే అప్పటి నుండి నేటివరకు తమిళనాడు రాజకీయాలను శాసిస్తున్నాయి. రామస్వామి 24 డిసెంబరు 1973 న కన్నుమూశారు.

హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్య విజయం: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం, సెప్టెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి గురువారం హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య విజయమని భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా జరిగిన ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను అడ్డుకోవాలని చూసిన తెలుగుదేశం, జనసేన పార్టీలకు హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధంగా ప్రతి పౌరుడు ఎన్నికల్లో పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకున్నారని టిడిపి, జనసేన పార్టీలు రాజకీయకుట్రలో భాగంగా కోర్టులను ఆశ్రయించి కౌంటింగ్ జరగకుండా కాలయాపన చేశారని ఆయన ఆరోపించారు. హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్య విజయమని రాజ్యాంగబద్ధంగా జరిగిన ఎన్నికలను రద్దుచేసే అధికారం ఎవరికీలేదని అన్నారు. ఎన్నికల సమయంలో కోర్టుతీర్పు మేరకే ఎన్నికలు జరిగాయని గుర్తుచేశారు. కాగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తీసుకున్న అసంబద్ధ నిర్ణయాల వల్ల గ్రామాల అభివృద్ధికి ఇప్పటివరకు ఆటంకం ఏర్పడిందని ఇకనుండి గ్రామాల్లో మరింత అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. భీమవరం మండల ఎంపిపి అభ్యర్థి పేరిచర్ల విజయ నరసింహరాజు, వీరవాసరం మండల పార్టీ కన్వీనర్, బొబ్బనపల్లి గ్రామ సర్పంచ్ గూడూరి ఓంకార్ లు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి కోర్టుతీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, ఎరక రాజు ఉమాశంకర్ రాజులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నివాసాన్ని సందర్శించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి రామచంద్రారెడ్డి

నరసరావుపేట, సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గనుల శాఖా మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , గృహ నిర్మాణ శాఖా మాత్యులు మరియు ఇంచార్జి మంత్రి వర్యులు చెరుకువాడ రంగనాథ రాజు , రాజ్యసభ సభ్యులు శ్రీ ఆళ్ల అయోధ్య రామి రెడ్డి , వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ రావు , సత్తెనపల్లి శాసనసభ్యులు అంబటి రాంబాబు, జీడీ సి సి చైర్మన్ రాతంశెట్టి సీతారామంజనేయులు , కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, తదితరులు సందర్శించడం జరిగింది. ఘన స్వాగతం పలికిన నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి .నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రి గ కి అభివృద్ధి కార్యక్రమాలు మరియు భవిష్యత్ కార్యాచరణ గురించి విపులంగా విశదీకరించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి నియోజకవర్గంలో గ్రామ పంచాయితీ లకు సంబంధించి మరియు రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచి నాయకుడిని కోల్పోయాం: మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

నరసరావుపేట, సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: పల్నాటి ముద్దుబిడ్డ డాక్టర్ కోడెల శివప్రసాదరావు రెండవ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నరసరావుపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు . వినుకొండ పార్టీ కార్యాలయంలో గురువారం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజకీయ వ్యూహాలు రచిస్తూ,రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్రవేస్తూ హెూమ్ మంత్రిగా,శాసనసభ స్పీకర్ గా , పనిచేసి అభివృద్ధి ప్రదాతగా అందరి హృదయాల్లో నిలిచి,అభివృద్ధితోనే అంతరాలు తొలుగుతాయని,భావించే రాజకీయ నాయకుడుగా కోటప్పకొండకు కొత్త రూపు తెచ్చి కీర్తి గడించిన పల్నాటి పులిగా మీరు మా గుండెల్లో ఎపుడూ చిరస్థాయిగా ఉంటారని అన్నారు. కోడెల శివప్రసాదరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ కోడెల కి చిత్రపటానికి పూలమాల వేసి ఘనముగా ప్రజానేత స్మృతికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం, సెప్టెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) : పేదరికం విద్యకు అడ్డురాకూడదని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలం కే.పీ.పాలెం (నార్త్) గ్రామంలో ముత్యాలమ్మ గుడివద్ద సుమారు 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయంను మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా 46 లక్షల 65 వేల రూపాయలతో అభివృద్ధిచేసిన జడ్పీ ఉన్నత పాఠశాల, తంగెళ్ళగూడెంలో 20 లక్షల 80 వేల రూపాయలతో అభివృద్ధిచేసిన ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక కుటుంబం ఆర్థికంగా ఎదగాలంటే విద్యతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ప్రపంచ స్థాయిలో మన విద్యార్థులు పోటీపడే విధంగా సీబీఎస్ఇ సిలబసు ను ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారని అన్నారు. ఒకవైపు మౌలిక వసతులు కల్పిస్తూనే మరోవైపు జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు కిట్ల రూపంలో బోధనాభ్యసన పరికరాలతోపాటు ఆక్స్ ఫర్డ్ డిక్షనరీని ఉచితంగా అందిస్తున్నామని ఆయన అన్నారు. విద్యతోపాటు పౌష్టికాహారం కూడా అవసరమని తలచి జగనన్న గోరు ముద్ద పథకాన్ని అందిస్తున్నామని, జగనన్న అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు ఏడాదికి రూ. 15 వేల రూపాయలు ఆర్థికసాయం అందిస్తున్నామని శాసన సభ్యులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలోనే తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్యను పెంచాలని, పిల్లలను ఉన్నత శిఖరాలకు ఏదిగేలా ఉపాధ్యాయులు విశేష కృషి చెయ్యాలని, విద్యార్థిని విద్యార్థులకు తల్లి, తండ్రి, దైవం అంతా గురువువేనని ఉపాధ్యాయులు గుర్తు పెట్టుకోవాలని ఆయన అన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలకు 10 అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తానని, పాఠశాల అభివృద్ధి పనులకు తన సహకారం ఎప్పుడు ఉంటుందని ఆయన హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, కర్రి ఏసుబాబు, తిరుమాని బాబ్జి, కడలి సోంబాబు, కొల్లాబత్తుల రాంపండు, తంగేళ్ల భాస్కరరావు, దొంగ సత్యనారాయణ, అందే అబ్బులు, బెల్లపుకొండ వెంకట శేషగిరి, బెల్లపుకొండ నాని, బాలం వెంకట్, బొక్కా రాధాకృష్ణ, పోతినేని భూషణం, పాలవర్తి ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు యన్.జి.ఓ సంస్థలు భాగస్వామ్యం కావాలి

పశ్చిమ గోదావరి జిల్లా రహదారి భద్రతా కమిటీ చైర్మన్ పార్లమెంటు సభ్యులు మార్గాని భరత్.

గుంటూరు, సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: దేశవ్యాప్తంగా మొట్టమొదటి సరిగా ప్రతిఒక్క జిల్లాలో "పార్లమెంట్ సభ్యుడు చైర్మన్ గా పశ్చిమ గోదావరిజిల్లా రహదారి భద్రతా కమిటీ ని మినిస్టిరి ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ మరియూ హైవే వారి సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ జారీ చేశారు, ఆ జి. ఓ ప్రకారమే పశ్చిమ గోదావరి జిల్లాలో పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ చైర్మన్ గా గోదావరి సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కి వైస్ చైర్మన్ గా జిల్లా కలెక్టర్ మరియూ సభ్యులు గా జిల్లాలో ఉన్న జిల్లా అధికారులు పాల్గొన్నారు యన్ . హెచ్ ఐ అధికారులు కన్వీనర్ గా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ వ్యవహరించారు.నూతన చైర్మన్ గా పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ ని మర్యాద పూర్వకంగా కలిసి తమ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రోడ్డు సేఫ్టీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహణ లో అనుభవం ఉన్నది అని,మా యన్. జి. ఓ సంస్థ 2014 నుండి రోడ్డు భద్రతా కార్యక్రమాలు స్వచ్ఛంద ముగా నిర్వహించిన మీదట రాష్ట్ర ప్రభుత్వం నుండి రవాణా శాఖ మంత్రి పేర్ని నాని తో ప్రశంసా పత్రం అందుకున్నాము అని, మా రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ సంస్థ పశ్చిమ గోదావరిజిల్లా అధ్యక్షుడు సింగంశెట్టి సత్యనారాయణ కి పశ్చిమ గోదావరి జిల్లా రహదారి భద్రతా కమిటీ లో సభ్యులు గా యన్ .జి.ఓ కేటగిరి లోఅవకాశం ఇవ్వాలని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ కోరారు అనంతరం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు సింగంశెట్టి సత్యనారాయణ సారధ్యంలో రోడ్డు భద్రత పై ముఖ్యమంత్రి సందేశం తో కూడిన కరపత్రాన్ని పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పశ్చిమ గోదావరి జిల్లా రహదారి భద్రతా కమిటీ పార్లమెంటు సభ్యులు మార్గాని భరత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఈ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్నిచర్యలు తీసుకుంటాము అని ముఖ్యంగా యన్. జి. ఓ సంస్థలను భాగస్వామ్యం చేసి ప్రజల్లో అవగాహన కలిపిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ సభ్యులు కోసూరి వెంకట నరసింహ రాజు గురజాల దుర్గా ప్రసాద రాజు బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉన్మాద పాలకుల కక్షలు, కుట్రల కారణంగా డా.కోడెల మనకు దూరమై రెండేళ్లు

నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ లిడా.చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట, సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: బిలినరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం మరియు పట్టణంలోని కమ్మ హాస్టల్ లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ హెూమ్ శాఖ మంత్రి, నవ్యాంధ్ర తొలి శాసనసభపతి కీ"శే" డా. కోడెల శివప్రసాద్ రావు గారి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక తెదేపా నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు.అనంతరం డా.చదలవాడ మాట్లడుతూ ఉన్మాద పాలకుల కక్షలు,కుట్రల కారణంగా డా.కోడెల శివప్రసాదరావు మనకు దూరమై రెండేళ్లు.ఆయనను భౌతికంగా మన మధ్య లేకుండా చేయగలిగారు గానీ పల్నాటి ప్రజల గుండెల్లో ఆయన స్థానం ఎప్పుడూ పదిలంగా ఉంటుంది.మూడున్నర దశాబ్దాల తన రాజకీయ జీవితంలో పల్నాటి ప్రజలకు, తెలుగుదేశం పార్టీకి అన్ని వేళలా అండగా నిలిచిన ఒక ధైర్యం డా.కోడెల శివప్రసాదరావు .అందుకే ప్రజలు ఆయనను పల్నాటి పులిగా పిలిచేవారని ఈ సందర్భంగా డా.చదలవాడ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి నరసయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్,నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బందరుపల్లి విశేశ్వరావు, రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు వెన్న బాల కోటిరెడ్డి,లీగల్ సెల్ అధ్యక్షులు చెన్నుపాటి నాగేశ్వరరావు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు కొల్లి వెంకటేశ్వర్లు, సంగం డైరీ మాజీ డైరెక్టర్ మక్కెన ఆంజనేయులు,పట్టణ మహిళా అధ్యక్షురాలు కదం నాగ జ్యోతి,పట్టణ మైనార్టీ అధ్యక్షులు బడే బాబు తదితరులు పాల్గొన్నారు.

ఒకే సభ్యుడి కోసం కార్డులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఇస్తున్నాం: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 16: ఒకే సభ్యుడి కోసం బియ్యం కార్డులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఇవ్వడం జరుగుతోందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. గురువారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన ఏడిద రవికుమార్ కలిశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు గతంలోనే మరణించారని, ఇప్పటి వరకు వివాహం కాలేదన్నారు. ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నానని, తనకు ప్రత్యేకంగా బియ్యం కార్డు లేదన్నారు. తన అన్నయ్య బియ్యం కార్డులోనే తన పేరు ఉందని, అక్కడి నుండి తొలగించి ప్రత్యేకంగా బియ్యం కార్డును మంజూరు చేయాలని గత ఆగస్టు 23 వ తేదీన కొవ్వూరు మండల తహసీల్దార్ కు స్పందన కార్యక్రమంలో అర్జీని అందజేశానని చెప్పారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఒంటరి మహిళ, పురుషులకు బియ్యం కార్డులను మంజూరు చేస్తున్నామన్నారు. వివాహం కాని 50 ఏళ్ళు పైబడిన వారు, విడాకులు తీసుకున్నవారు, ట్రాన్స్ జెండర్లు, కుటుంబ సభ్యులెవరూ లేనివారికి బియ్యం కార్డులను అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్డుల కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యుల బియ్యం కార్డుల్లో పేర్లు ఉన్నవారికి వేరుగా బియ్యం కార్డును మంజూరు చేసే విషయాన్ని ప్రత్యేకంగా చూడాల్సి ఉంటుందని, ఈ విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. బియ్యం కార్డుల్లో బయోమెట్రిక్ కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఒకే సభ్యుడు ఉండే బియ్యం కార్డులకు సంబంధించి బయోమెట్రిక్ పడకపోతే వాలంటీర్ల బయోమెట్రిక్ తో రేషన్ సరుకులను ఇస్తున్నామన్నారు. ఒకే సభ్యుడు ఉండి వేలిముద్ర పడకపోతే సరుకులను కోల్పోతున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి కొడాలి నాని తెలిపారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

Term	General	Senior Citizens
180 Days - 1 Year	7%	7.5%
1 Year - 2 Years	8%	8.5%
2 Years - 3 Years	9%	9.5%
3 Years - 5 Years	10%	10.5%
Above 5 Years	11%	11.5%
Savings Bank A/c	5%	5%
Recurring Deposit	6%	6.5%

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 17, సెప్టెంబరు 2021

ఉపాధి హామీ చట్టం అమలులో ప్రభుత్వాల వైఫల్యం

వామపక్ష పార్టీల మద్దతుతో కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం 2005లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసింది. పనులు దొరక్క పొట్ట చేత పట్టుకుని వలసపోయే కార్మికుల కోసం ఏర్పాటు చేసినదీ పథకం. దీని ప్రకారం ఒక కుటుంబానికి సంవత్సరంలో 100 పని దినాలు కల్పించాలి. పని చేసిన తరువాత 15 రోజుల్లోగా వేతనాలు చెల్లించాలని షెడ్యూల్- 2, పేరా 29 నిబంధన సూచిస్తున్నది. 15 రోజుల్లోగా వేతనాలు చెల్లించకపోతే 16వ రోజు నుండి రోజుకు 0.05 శాతం నష్టపరిహారం చెల్లించాలని చట్టం చెబుతున్నది. సకాలంలోనే వేతనాలు చెల్లిస్తున్నాం కనుక ఎటువంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపింది. అయితే గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రాష్ట్రంలోని 2019-2020, 2020-2021, 2021-2022 సంవత్సరాలలో ప్రభుత్వం చెల్లించిన ఉపాధి హామీ వేతనాల రికార్డులను పరిశీలించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదిక వాస్తవం కాదని, వేతనాలు చెల్లించడంలో ఆలస్యం అవుతున్నప్పటికి, కూలీలకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించడం లేదని నిర్ధారణ అయింది. ఇదే విషయాన్ని తన నివేదికలో పేర్కొన్నది. గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనాల చెల్లింపు రెండు దశలుగా ఉంటుంది. పని పూర్తి అయిన 8 రోజుల్లోగా నిధులు చెల్లించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపాలి. అనంతరం కేంద్ర ప్రభుత్వం కూలీల బ్యాంక్ ఖాతా లోకి 7 రోజుల్లోగా వేతనాలు జమ చేయాలి. పని పూర్తైన 15 రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలి. ఈ పద్ధతి ఏ విధంగా అమలు జరుగుతున్నదనే విషయం మీద రాష్ట్రంలోని మొత్తం 12,956 పంచాయతీలలో 130 పంచాయతీల (1శాతం)లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రాండమ్ సర్వే జరిపింది. 2020-2021, 2019-2020 సంవత్సరాలలో జాబ్ కార్డులు వారీగా బ్యాంక్‌లో జమ చేయబడిన వేతనాలను పరిశీలించింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపడం, కేంద్రం సకాలంలో వేతనాలు చెల్లింపు గురించి పరిశీలించింది. దీని ప్రకారం చూస్తే 3.95 లక్షల జాబ్ కార్డులను పరిశీలించగా 34 శాతం జాబ్ కార్డుదారులకు 2021 ఆగష్టు 10 నాటికి వేతనాలు చెల్లించలేదని, కేవలం 130 పంచాయతీల్లో 2.58 లక్షల జాబ్ కార్డుదారులకు మాత్రమే వేతనాలు సకాలంలో చెల్లించడం జరిగిందని స్టాండింగ్ కమిటీ ఇటీవల తన నివేదికలో బహిర్గతం చేసింది. రాష్ట్రం నుండి కేంద్రానికి నివేదిక పంపడంలో, కేంద్రం వేతనాలు జమ చేయడంలో నెల రోజులకు పైగా ఆలస్యం అవుతున్నదని, ఇది సరికాదని స్టాండింగ్ కమిటీ సూచించింది. చట్ట ప్రకారం 15 రోజుల్లో ఆ వేతనాలు చెల్లించాలనే నియమాన్ని తప్పకుండా అమలు చేయాలని సూచించింది. 20 శాతం కన్నా తక్కువ జాబ్ కార్డుదారులకు మాత్రమే నిబంధనల ప్రకారంగా వేతనాలు చెల్లిస్తున్నారని 3 శాతం పైగా జాబ్ కార్డుదారులకు రెండు నెలలు పైగా వేతనాల బకాయిలు ఉంటున్నాయని నివేదిక పేర్కొన్నది. దాదాపు సగం మంది జాబ్ కార్డుదారులకు వేతనాల చెల్లింపులో 30 రోజులు పైగా ఆలస్యం అవుతున్నదని, 31 రోజుల నుండి 45 రోజుల వరకు 10,763 (8.3 శాతం) జాబ్ కార్డుదారులకు, 46-60 రోజుల వరకు 17,638 (13.7 శాతం), 60 రోజుల పైన 38,405 (29.8 శాతం) జాబ్ కార్డుదారులకు వేతనాలు బకాయిలు వున్నాయని నివేదిక పేర్కొన్నది. 15 రోజుల్లోగా వేతనాలు చెల్లించాలన్న నియమాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కేంద్రం ఇవ్వాల్సిన నిధులు నెలరోజులు పైగా బకాయిలు పెట్టింది. కరోనా కాలంలో పనులు తగ్గిపోయాయి. గత సంవత్సరం ఏప్రిల్-జులై కాలంలో 20.09 కోట్ల పని దినాలు కల్పించగా ఈ సంవత్సరం కేవలం 19.12 కోట్ల పని దినాలు మాత్రమే కల్పించబడ్డాయి. సకాలంలో వేతనాలు చెల్లించాలని, పని దినాలు కూడా పెంచాలని స్టాండింగ్ కమిటీ సూచించింది. పనులు పూర్తి అయిన తరువాత సకాలంలో వేతనాలు చెల్లించడంలో జరిగే జాప్యానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి ఆలస్యానికి నష్టపరిహారం చెల్లించాలని, ఆ విధంగా చూస్తే ఏప్రిల్-జులై మధ్య కాలంలో 2021-2022 ఆర్థిక సంవత్సరంలో రూ. 26 కోట్లు, 2020-2021 సంవత్సరంలో రూ. 12 కోట్లు, 2019-2020 సంవత్సరంలో రూ. 36 కోట్లు కేంద్రం నష్ట పరిహారంగా చెల్లించాల్సి ఉందని కూడా స్టాండింగ్ కమిటీ పేర్కొన్నది. ఉపాధి కూలీలకు వేతనాలు నెలల తరబడి బకాయిలు ఉంటున్నాయి. నష్టపరిహారం కూడా చెల్లించడం లేదు. అందువల్ల పని చేసిన కూలీలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతున్నది. కనుక చట్టప్రకారం సకాలంలో వేతనాలు చెల్లించాలని సుప్రీంకోర్టులో ఒక స్వచ్ఛంద సంస్థ పిల్ వేయగా కూలీలకు నష్టపరిహారం తప్పని సరిగా చెల్లించాలని 2018 మే 18 తేదీన కోర్టు తీర్పు చెప్పింది. 'కరోనా రెండవ దశలో చాలా ఎక్కువగా ప్రాణ నష్టం జరిగింది. ప్రతిరోజు వేల కేసులు, కొన్ని సందర్భాలలో లక్షల కరోనా కేసులు నమోదు అయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో గ్రామీణ పేదలను ఆదుకోవాలంటే ఉపాధి పని దినాలు 100 నుండి 200 రోజులకు పెంచి సకాలంలో వేతనాలు చెల్లించాలి. ప్రస్తుతం ఇస్తున్న రూ. 245 వేతనం సరిపోదు. ధరలు పెరగడం వల్ల వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. కనుక రోజుకి రూ. 600 వేతనం చెల్లించాల'ని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. కరోనా వ్యాధి దేశమంతటా తీవ్రంగా సోకిన పరిస్థితిలో పట్టణ ప్రాంతాల్లో ఫ్యాక్టరీలు మూత పడడం, పనులు కోల్పోవడంతో, వలస కార్మికులు తిరిగి గ్రామాలకు రావడంతో ఉపాధి పనికి డిమాండ్ పెరిగింది. ఉపాధి పథకానికి బడ్జెట్‌లో లక్ష కోట్ల రూపాయలు పైగా కేటాయించాలన్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పెడ చెవిన పెడుతున్నది. కరోనా వల్ల పని దినాలు పడిపోతున్నాయని, ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని కేంద్రం గుర్తించింది. కానీ దానికి తగిన నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమైంది. కరోనా కష్ట కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకోవాలని, ప్రజల కొనుగోలు శక్తి పెంచాలని, అందుకు ఆదాయ పన్ను చెల్లించని వారందరికి నెలకు రూ. 7500, తలకు 10 కేజీల బియ్యం చొప్పున కనీసం 6 నెలల పాటు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తుంటే... కంటి తుడుపుగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం తలకు నెలకు 5 కేజీల చొప్పున 10 కేజీల బియ్యం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయి. కానీ దేశంలో బడా పెట్టబడిదారులకు కరోనా కాలంలోనే రూ. రెండున్నర లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు కట్టబెట్టాయి. కాకులను కొట్టి గద్దలకు వేసే చందంగా ప్రజల నుండి గోళ్ళూడగొట్టి పన్నులు వసూలు చేసి బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు ధారబోస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గ్రామీణ పేదలు ఏకతాటి పై నిలబడి పోరాడాలి.

ప్రజల సిరులు ప్రైవేటు పాలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన దరిమిలా లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించే లేక అమ్మివేసే (దీనినే -వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ అంటారు) ప్రక్రియను ప్రత్యేక శ్రద్ధాసక్తులతో అమలు చేసేందుకు కృషి చేస్తూ ఉంది. దేశ ప్రజానీకానికి పలువిధాలుగా సేవలందిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు భారతీయ రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, సీపోర్టులు, పవర్‌గ్రిడ్, ట్రాన్స్‌మిషన్ లైన్లు, జాతీయ రహదార్లు మున్నగువాటిని దేశీయ, విదేశీ బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం కోసం 'మానిటైజేషన్ పైప్ లైన్' విధానాన్ని శరవేగంగా అమలుచేసేందుకు పూనుకున్నది. గతంలో నష్టాలతో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలలో కొంతవాటాను కానీ, సంస్థను పూర్తిగా కానీ అమ్మివేసే ప్రక్రియ ఆర్థిక సంస్కరణలలో భాగంగా కొనసాగుతూ వస్తోంది. 2014కి పూర్వం పదేండ్లు అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వాల హయాంలో ఆ ప్రైవేటైజేషన్ ప్రక్రియ నిదానంగా కొనసాగుతూ వచ్చింది. కొన్ని సంస్థలలో 25శాతం లోపు పబ్లిక్ ఇష్యూ ద్వారా కొంతమేరకు ప్రైవేటీకరణ జరిగింది. 2019 సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభలో తిరుగులేని మెజారిటీ సాధించిన బిజెపి ప్రభుత్వరంగ సంస్థలను, ప్రభుత్వ ఆస్తుల (ప్రజా ఆస్తులు)ను కారుచౌకగా బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పేందుకు దృఢనిశ్చయంతో ముందుకు సాగుతోంది. ఈ అమ్మకాలను సదరు ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు మాత్రమే సంబంధించిన వ్యవహారంగా ప్రజలు భావించకూడదు. స్వాతంత్ర్యం పొందిన తొలినాళ్ళలో టాటా, బిర్లా లాంటి కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తలు తప్ప, దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన పెట్టుబడులు పెట్టగల స్థోమత ప్రైవేట్‌రంగానికి లేకపోయింది. తత్కారణంగా విద్యుదుత్పత్తి, ట్రాన్స్‌మిషన్, రైల్వేలు, జాతీయ రహదారులు, పెట్రోలియం, ఫార్మాస్యూటికల్, నౌకాశ్రయాలు, ఎయిర్‌పోర్టులు, వంటి వాటిలో ప్రభుత్వరంగ సంస్థలు ఏర్పాటయ్యాయి. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ధనం, బ్యాంకుల నుంచి రుణాలు, కార్మికులు, ఉద్యోగుల శ్రమ వగైరాలతో ఈ సంస్థలు అభివృద్ధి చెందాయి. వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు వల్ల కొంతమేరకు అభివృద్ధి వికేంద్రీకరణ జరగడంతోపాటు, వాటికి అనుబంధంగా ప్రైవేట్ రంగంలో కొన్ని పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఉదాహరణకు హైదరాబాద్‌లో ఐడిపిఎల్ ఏర్పాటు కావడంతో అనంతరకాలంలో పలు ఫార్మాస్యూటికల్ సంస్థలు ఏర్పాటయ్యాయి. దీనితో హైదరాబాదుకు విశిష్టస్థానం లభించింది. ప్రభుత్వరంగ సంస్థలయినందున రిజర్వేషన్ సూత్రాన్ననుసరించి ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారికి ఉపాధి లభించి, కొంతమేరకు సామాజిక న్యాయం జరిగింది. మోదీ సర్కార్ కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వరంగ సంస్థలకు ఉన్న రిజర్వ్‌లు, మిగులు మొత్తాలను వ్యూహాత్మకంగా ఉపసంహరిస్తూ వాటి విలువ తగ్గేందుకు పావులు కదిపింది. ప్లానింగ్ కమిషన్ స్థానంలో ఏర్పాటైన 'నీతి ఆయోగ్'కు ఏపీ సంస్థలను ప్రైవేటీకరించాలో సూచించాల్సిన బాధ్యతను అప్పగించింది. 38 సంస్థలను ప్రైవేటీకరించాలని, 26 సంస్థలను మూసివేయాలని, 10 సంస్థలను అమ్మివేయాలని నీతి ఆయోగ్ సూచించింది. 50శాతం షేర్ హోల్డింగ్ కన్నా తక్కువ శాతాన్ని ప్రైవేటీకరించినప్పుడు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే సంస్థ కొనసాగుతుంది. సదరు సంస్థకు మార్కెట్‌లో షేర్ వాల్యూ ప్రకారం కొంత ధనం చేకూరుతుంది. ప్రభుత్వరంగ సంస్థను అమ్మినపుడు, మేనేజ్‌మెంట్ మార్పిడి జరిగినపుడు సదరు సంస్థ రిజర్వ్ ప్రైస్ లెక్కించేటప్పుడు, ఆ సంస్థకు ఉన్న భూమి, ఇతర భౌతిక ఆస్తుల మార్కెట్ విలువను కూడా జోడించాలని డిజిన్వెస్ట్‌మెంట్ కమిషన్ సూచించింది. కేంద్రప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శక్తి కాంతదాస్ 2016 మార్చి 4న చేసిన ఒక ప్రకటనలో పిఎస్‌యుని అమ్మేస్తున్నప్పుడు సందర్భంలో, యాజమాన్యం ప్రభుత్వం నుంచి కొనుగోలుదారునికి మారిన సందర్భంలో భూమి విలువను కూడా రిజర్వ్‌ప్రైస్‌లో చేర్చుతామని స్పష్టంగా చెప్పారు. అయితే మోదీ ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, బిపిసిఎల్ వంటి పలు సంస్థల స్ట్రాటజిక్ అమ్మకాల విషయంలో ఈ సూత్రాన్ని విస్మరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. విమానాశ్రయాల ప్రైవేటీకరణ సందర్భంగా ఒకే సంస్థకు రెండింటిని మించి ఇవ్వరాదని ఉన్నతస్థాయి కమిటీ చేసిన సిఫారసును ప్రక్కనపెట్టి గౌతమ్ అదానీకి 6 ఎయిర్‌పోర్టులను కట్టబెట్టడం, సిబిఐతో దాడులు నిర్వహించి ప్రైవేట్ సంస్థ యాజమాన్యాలను భయపెట్టి సదరు సంస్థలను అదానీ ఖాతాలోకి వెళ్ళేట్లు కృషిచేయడం వంటి కారణాల వల్ల ఆ రెండు సంస్థలను గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీలకు కట్టబెట్టేందుకే మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు ప్రజలు భావిస్తున్నారు. ప్రజల సుదీర్ఘ పోరాటం, ఎంపీలు, -ఎంఎల్ఎల రాజీనామాలు, 32మంది ఆంధ్రుల ప్రాణత్యాగం ఫలితంగా ఏర్పాటైన ఉక్కు ఫ్యాక్టరీని ఈనాడు నూటికి నూరుశాతం అమ్మివేయడం గానీ, మూసివేయడం గానీ జరుగుతుందని ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ పదేపదే ప్రకటిస్తున్నారు. దాదాపు 20వేల ఎకరాలు స్టీల్‌ప్లాంట్ కింద ఉంది. ఆ భూమి బుక్‌వాల్యూను రూ. 56 కోట్లుగా ప్రభుత్వం లెక్కవేస్తోంది. మార్కెట్ విలువ కనీసం రూ. 60 వేల కోట్లు ఉంటుంది. సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నప్పటికీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ రిజర్వ్‌ప్రైస్ గురించి సమాచారాన్ని కేంద్రం ప్రకటించకపోవటం దుర్మార్గం. అలాగే లక్షల కోట్లు రూపాయల ఆస్తులతో వేలకోట్లు లాభాలను ఆర్జిస్తున్న 2వ అతి పెద్ద చమురు సంస్థ బిపిసిఎల్‌ను కొద్ది వేల కోట్ల ఒ ా ఎా య ు ల ేక అమ్మివేయాలనుకోవడం అత్యంత దురదృష్టకరం. ప్రభుత్వ ఆస్తుల అమ్మకం ద్వారా లభించే ధనాన్ని తిరిగి నూతనంగా మౌలిక వసతులు కల్పించేందుకు, విద్యా, వైద్య రంగాలలో ఖర్చుచేయడానికి వినియోగిస్తామని ప్రభుత్వం చెబుతోంది. దీర్ఘకాలం కిందట అత్యంత తక్కువ ధరలలో భూములను, పరిశ్రమలను, మౌలిక వసతులను ఏర్పాటు చేసుకుని, అభివృద్ధి చేసినవాటిని 25 నుంచి 50 సంవత్సరాల కాలవ్యవధితో కారుచౌకగా బదలాయిస్తూ, ఇప్పుడు కొత్తగా మౌలిక వసతులను పెంపొందిస్తామని చెప్పడం కంటే నయవంచన మరొకటి ఉండదు. మోదీ ప్రభుత్వం ఇంతవేగంగా ప్రభుత్వరంగ సంస్థలను అమ్మాలనుకోవడం, 'మానిటైజేషన్ పైప్ లైన్' అమలుచేయాలనుకోవడానికి బలమైన కారణం ఉంది. యుపిఎ ప్రభుత్వంలో కంటే మోదీ ప్రభుత్వంలో బడా కార్పొరేట్ సంస్థలకు చాలా హెచ్చుస్థాయిలో రుణాల మంజూరు ప్రక్రియ కొనసాగడమే కాక మొండిబాకీల పరిమాణం చాలా అధిక స్థాయికి చేరింది. 2013%--%14 నాటికి బ్యాంకులకు తిరిగి రాకపోవచ్చని భావించిన రుణాల మొత్తం రూ. 2.05 లక్షల కోట్లుగా ఉండగా 2018%--%19 నాటికి ఆ మొత్తం 11.73లక్షల కోట్లకు పెరిగింది. మనదేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా బట్వాడా అవుతున్న రూ. 100 రుణంలో రూ. 16లు కేవలం 20 అధిక స్థాయి రుణగ్రహీతల ఖాతాలకు వెళ్తోంది. 2018%--%19లో కూడా ఈ 20 ఖాతాల మొత్తం రుణాల పరిమాణం రూ. 10.94 లక్షల కోట్ల నుంచి రూ. 13.55 లక్షల కోట్లకు పెరిగింది. మొత్తం పారిశ్రామిక రంగంలో ఉన్న 10 కోట్ల చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలలో 30 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారు. భారీ పరిశ్రమల రంగంలో కేవలం 1 కోటి మందికి ఉపాధి లభిస్తోంది. భారీ పారిశ్రామికరంగానికి రూ. 24 లక్షల కోట్లు, సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు 3.75 లక్షల కోట్లు, మధ్యతరహా పరిశ్రమలకు రూ. 1.06 లక్షల కోట్లు రుణం లభించింది. మొత్తం పారిశ్రామికరంగానికి అందిన రుణ సదుపాయంలో 50శాతం పైన ఈ 20 అధికస్థాయి రుణగ్రహీతలకు లభించడం ఆశ్చర్యకరం. కార్పొరేట్లు లక్షల కోట్ల రూపాయలు తిరిగి చెల్లించనందున కేంద్రప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు ద్వారా బ్యాంకులకు 'క్యాపిటల్ ఇన్‌ఫ్యూజన్' చేస్తూ ఉంటుంది. యుపిఎ ప్రభుత్వం ఏడేళ్లలో రూ. 68,000 కోట్లు బ్యాంకులకు అందచేయగా మోదీ సర్కార్ కేవలం ఐదేళ్లలో రూ. 3,20,000 కోట్లు 'క్యాపిటల్ ఇన్‌ఫ్యూజన్' కింద అందజేసింది. ప్రస్తుతం కేంద్రప్రభుత్వ రుణభారం జూన్ 2019లో రూ. 88 లక్షల కోట్లుగా ఉండగా, జూన్ 2020 నాటికి రూ. 101 లక్షల కోట్లకు పెరిగింది. ఈ నేపథ్యంలోనే నరేంద్ర మోదీ ప్రభుత్వం అడ్డగోలుగా లక్షలాది కోట్ల రూపాయల ప్రభుత్వరంగ ఆస్తులను, రిటైల్ ఫుడ్ రంగాన్ని బడా కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోంది. బ్రిటీష్ హయాంలో పలు రూపాలలో భారతీయ సంపదను తరలించుకుపోయిన కారణంగానే, కొద్ది శతాబ్దాల క్రితం ప్రపంచంలోనే అత్యధిక జిడిపి గల భారత్, స్వాతంత్ర్యం పొందేనాటికి ఆర్థికంగా క్షీణదశకు చేరుకుంది. ఒకవైపు రైతులకు, మరొక వైపున సంఘటితశక్తి ద్వారా దీర్ఘకాల పోరాటాల ద్వారా శ్రామికవర్గం సాధించుకున్న ప్రయోజనాలకు భంగం కలిగిస్తూ నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకురావడం, మరొకవంక అత్యధికస్థాయిలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టడం వంటి దుర్విధానాల వల్ల కోట్లాది ప్రజానీకం ఆర్థిక పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఎంతైనా ఉంది. ఈ వాస్తవాన్ని అర్థం చేసుకుని, ఇప్పుడు రైతులు, పారిశ్రామిక కార్మికులు, ప్రజాసంఘాలు యావన్మంది ఏకమై, మానిటైజేషన్ ప్రక్రియకు అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.



డాక్టర్ రామస్వామి పలు సేవా కార్యక్రమాలు

కావలి సెప్టెంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ రామస్యామి భార్య లక్ష్మీరేఖ ప్రధమ వర్ధంతి సందర్భంగా కుమారుడు సౌరవ్ ,కుమార్తె సుఖ్యాతి తో కలసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇద్దరి నిరుపేదలకు 40 వేల రూపాయలు విలువచేసే వినికిడి యంత్రాలను ,బ్లాక్ ఫంగస్ సోకిన బాధితురాలకు కంటి చికిత్స నిమిత్తం 20 వేల రూపాయలు సహాయం అందజేశారు. తుఫాన్ నగర్ కు చెందిన నిరుపేదకు లక్ష రూపాయలతో ఇల్లు నిర్మించి ,గృహ ప్రవేశం చేయించారు. .అనంతరం 100 మంది పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పేదలకు స్వంత నిధులతో పేదలకు వైద్యం అందించడం పట్ల పలు రోటరీ క్లబ్ ప్రతినిధి డాక్టర్ మాధవ రెడ్డి అభినందించారు . ఈ కార్యక్రమంలో సంయుక్త సేవాసంస్థ సభ్యులు సురేంద్ర ,గంధం ప్రసన్నాంజనేయులు ,జాఫర్ ఖాన్ ,చాకలికొండ శారద తదితరులు పాల్గొన్నారు

రాజీవ్ గాంధీ పార్క్ నందలి ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలి

విజయవాడ సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: రాజీవ్ గాంధీ పార్కు నందలి అభివృద్ధి పనుల యొక్క పురోగతిని నగర పాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్ సంబందిత అధికారులతో కలసి పర్యవేక్షించి చేపట్టిన అన్ని పనులు వేగవంతముగా పూర్తి చేయాలని ఆదేశించారు. పార్క్ ఆవరణలో చేపట్టిన సివిల్ మరియు గ్రీనరి అభివృద్ధి వర్క్ పనులను పరిశీలిస్తూ, వాకింగ్ ట్రాక్ నందు గల గ్యాప్స్ పూర్తి చేయుటతో పాటుగా పాత్ వే నందు గ్రావెల్ వేయాలని అన్నారు. పార్క్ నందు ఏర్పటు చేయనున్న గెజిబో నిర్మాణం, ప్లాజా ప్లాంటరీ బాక్స్ మొదలగు అన్ని పనులు కూడా వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. పార్క్ ఆవరణలో ఇంపుగా పెరిగిన మొక్కలను ట్రిమ్మింగ్ చేయుట, పిచ్చి మొక్కలు తొలగించుట మరియు పాడైన మొక్కలు స్థానములో కొత్త మొక్కలు ఏర్పాటు చేసి పార్క్ ను సుందరంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అన్నారు. పార్క్ ఆవరణలో పి.పి పద్ధతిలో చిన్నారుల కోసం మల్టీ ప్లే గ్రేమ్స్, పిల్లల పార్క్ మొదలగు పనులు వెంటనే చేపటి పూర్తి చేయాలని, ఓపెన్ మ్యూజిక్ ఫౌంటెన్, వంతెన, టాయిలెట్స్ మొదలగు వాటికీ తగిన మరమ్మతులు నిర్వహించి పూర్తి స్థాయిలో వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పార్క్ నందలి అని పనులు చేపట్టి యుద్దప్రాతిపదికన పూర్తి చేసి అక్టోబర్ మొదటి వారంలో పార్క్ ప్రారంభించుటకు సిద్దంగా ఉంచి దసరా నాటికీ పూర్తి స్థాయిలో స%శీ%దర్శకులకు పార్క్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పర్యటనలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి.వి.కె భాస్కరరావు, ఉద్యానవన శాఖాదికారి జె.జ్యోతి మరియు డిప్యూటీ ఇంజనీర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు,

వృత్తి విద్యా కోర్సులలో ఉచిత శిక్షణ

కోడూరు:సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: జన శిక్షణ సంస్థాన్ కార్యక్రమం కోడూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖల సంయుక్తంగా కోడూరులోని జివి అకాడమీ స్కూల్ వద్ద నిర్వహించారు. వృత్తి విద్యా కోర్సులలో భాగంగా మగ్గం నేత పనులు 90 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని హ్యాండ్ ఎంబ్రాయిడరీ 30 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గతంలో హ్యాండ్ ఎంబ్రాయిడరీలో శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ ఫ్రీడం రన్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జన శిక్షణ సంస్థాన్ కృష్ణాజిల్లా అసిస్టెంట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కె.రాజు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ సభ్యులు సునీత, కోడూరు మండలం రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వేజండ్ల శ్రీనివాసరావు, ట్రైనర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గుండ్లకమ్మ వాగులో వ్యక్తి మృతి



ఒంగోలు సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: ప్రమాదవశాత్తు గుండ్లకమ్మ వాగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన నాగులుప్పలపాడు మండలం.బి. నిడమానూరు గ్రామం లో గురువారం వెలుగు చూసింది. వివరాల్లో కెళితే. నిడమానూరు గ్రామం,అంబేద్కర్ కాలనీ కి చెందిన యరమాల శ్రీనివాసరావు (50) తన ఎడ్లతో పొలాలను దున్నుతూ. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. యధావిధిగా బుధవారం మధ్యాహ్నం తన ఎద్దులకు మేత కోసేందుకు పొలానికి వెళ్లి. పక్కనే ఉన్న గుళ్ళకమ్మ వాగులో చేతులు కడుక్కునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీళ్ళలో పడిపోయాడు. గుండ్లకమ్మలో నీరు తాకిడి ఎక్కువగా ఉండటంతో ఈత కొట్టిన ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో సదరు మృతుడు శ్రీనివాసరావు గల్లంతయ్యాడు. మృతుడు శ్రీనివాసరావు కుమారుడు పోలయ్య ఫిర్యాదు మేరకు నాగులుప్పలపాడు పోలీసులు కేసు నమోదు చేసి బుధవారం రాత్రంతా గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సై శశి కుమార్ ఆధ్వర్యం లో ఈతగాళ్లను తెప్పించి,గుండ్లకమ్మ వాగులో క్షుణ్ణంగా పరిశీలించారు. ఎట్టకేలకు గురువారం ఉదయాన్నే గల్లంతైన ఎర్రమాల శ్రీనివాసరావు మృతదేహాన్నీ కనిపెట్టారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు గ్రామ సర్పంచ్ వడ్డి ముక్కల శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి: ఎంపీ మార్గాని

ఏలూరు, సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ రహదారుల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయం తీసుకున్నట్లు హైవే సేఫ్టీ అడ్వైజరీ కమిటీ చైర్మన్ రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాన్ని భరత్ రామ్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షతన గురువారం హైవే సేఫ్టీ అడ్వైజరీ కమిటీ సమావేశం ఏలూరు కలెక్టరేట్లో జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఎంపీ మార్గాని భరత్ రామ్ మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం జాతీయ రహదారుల్లో ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సమావేశంలో చర్చించి నట్లు ఆయన తెలిపారు.ప్రమాదాలు జరగడానికి కారణమైన అంశాలను గుర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొవ్వూరు నుంచి గుండుగొలను వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను అక్టోబరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జాతీయ రహదారుల్లో ప్రమాదాలు జరిగిన సందర్భంలో వాహనాల్లో చిక్కుకుపోయిన మృతదేహాలను వెలికి తీయడం కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే ప్రమాదాల్లో గాయాలపాలైన వారికి తక్షణ వైద్య సేవలను అందించేందుకు వీలుగా ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.బాధితులను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించేందుకు అవసరమైన అంబులెన్సులను అటు సిద్ధాంతం గుండె కొలను మధ్య రెండు వాహనాలు, గుండుగొలను కొవ్వూరు మధ్య రెండు అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే జాతీయ రహదారులు సుమారు 56 పబ్లిక్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారంగా రూ 12 లక్షల వరకు ఇవ్వాల్సి ఉందని అయితే రైతులకు నష్టం జరగకుండా కనీసంగా రూ 23 లక్షల వరకు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. అయితే రైతులు మాత్రం రూ 40 లక్షల వరకు నష్టపరిహారాన్ని కోరుతున్నారని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ కొయ్యే మోషేన్రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ చట్టాలు రద్దు చేయకపోతే ప్రమాదకరం

ఏలూరు, సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయకపోతే రైతు మనుగడకు దేశ ఆహార భద్రతకు అత్యంత ప్రమాదకరమని అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగ, కార్మిక వ్యతిరేక చట్టాలను, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని ఈ నెల 27న జరుగుతున్న భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. కేశవరావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాధరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.స్థానిక సి ఐ టి యు జిల్లా కార్యాలయం హాలులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భారత్ బంద్ సన్నాహక సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా కార్యదర్శి ధర్మల సురేష్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన వై కేశవరావు, జెట్టి గురునాధరావు, వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన రైతాంగ ఉద్యమం పై మోడీ ప్రభుత్వం దారుణమైన నిర్బంధకాండను ప్రయోగిస్తోందని విమర్శించారు. ఇప్పటివరకు ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో 600 మందికి పైగా అమ్మరులు అయ్యారని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం ఎన్ని అవరోధాలు కల్పించినా పట్టుదలతో దేశం కోసం అన్నదాతలు దేశభక్తియుత పోరాటం సాగిస్తున్నారని వివరించారు.ఈ ఉద్యమం రైతుల కోసమే కాదని దేశ ప్రజలందరి కోసం అని చెప్పారు దేశానికి అన్నం పెట్టే రైతులు వ్యవసాయాన్ని ఆదానీ, అంబానీ వంటి బడా కార్పొరేట్లకు అప్పగించాలనే కుట్రతోనే రాజ్యాంగ విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలు చేసిందని విమర్శించారు. కేంద్ర వ్యవసాయ చట్టాలు కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు రైతుల మెడలకు ఉరితాళ్లు అని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మిక హక్కులను కాలరాసేలా నాలుగు కార్మిక కోడ్ లు తీసుకు వచ్చారని చెప్పారు. రైతాంగ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరారు. రైతుల పంటలకు మద్దతు ధరలు అందేలా మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలన్నారు. వ్యవసాయంతో పాటు దేశాన్ని విదేశీ, స్వదేశీ బడా కార్పొరేట్లకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కట్టబెడుతోందని అన్నారు. రైల్వే, రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు, పైపులైన్లు అన్నింటిని నేషనల్ మోనటైజేషన్ పేరుతో పూర్తిగా అమ్మి వేయాలనే నిర్ణయాలు దారుణమని విమర్శించారు. రైతాంగం, కార్మికులు ఐక్యంగా కేంద్ర మోడీ ప్రభుత్వం దుర్మార్గ విధానాలపై సమరశీల పోరాటాలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈనెల 27న 300 సంఘాల సంయుక్త కిసాన్ మోర్చా భారత్ బంద్ కు పిలుపునిచ్చిందని చెప్పారు. ఈ భారత్ బంద్ ను జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించి జయప్రదం చేయాలని కోరారు.వర్తక వాణిజ్య వర్గాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు బంద్ కు సహకరించాలని కోరారు. ఈ నెల 27 వరకు దశలవారీగా భారత్ బంద్ విజయవంతం కోరుతూ ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని మండలాల్లో సన్నాహక సదస్సులు, మోటార్ బైక్ ర్యాలీలు, ఆటో, జీపు ప్రచార యాత్రలు చేపట్టి కరపత్రాలు, పోస్టర్లు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. భారత్ బంద్ సందర్భంగా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు, వివిధ పంటలతో అన్ని మండలాలలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.సదస్సు తీర్మానాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రవి ప్రవేశపెట్టారు. వేదికపైకి ఆహ్వానితులను బి కే ఎం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ఆహ్వానించారు. ఈ సదస్సులో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తలారి ప్రకాష్, రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కే బాషా, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి జె. భాస్కర్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోరంకి శ్రీనివాస్, ఏ ఐ కె ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రావనంపూడి నాగరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కాకర్ల అప్పారావు, ప్రముఖ సామాజిక వేత్త సంకు మనోరమ, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, కౌలు రైతుల సంఘం జిల్లా కో కన్వీనర్ కె.అప్పారావు, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన్రావు, బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పి ఆదిశేషు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ, ఏ ఐ.ఎఫ్.టి.యు (న్యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు పి పెంటయ్య, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి సోమయ్య, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ. శ్యామలా రాణి, పి డి ఎస్ యు జిల్లా నాయకులు కాకి నాని, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జి సూర్య కిరణ్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, పీ వై ఎల్ జిల్లా నాయకులు తగరం బాబురావు కే సుందర రావు తదితరులు మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా నలుమూల నుండి అధిక సంఖ్యలో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు కూలీ సంఘాలు,వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ వారు నిర్వహించే డ్రైవింగ్ స్కూల్లో జాయిన్ అవ్వండి: నరసరావుపేట డిపో మేనేజర్ అబ్దుల్ సలాం

నరసరావుపేట, సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: ఏ పీ ఎస్ ఆ ర్టీ సీ. నరసరావుపేట డిపో. నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పట్టణ మరియు గ్రామాల లోని లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగిన (కారు మరియు జీప్) డ్రైవర్ సోదరులకు విజ్ఞప్తి . మన నరసరావుపేట డిపో నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు శాసనసభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ స్కూల్ ప్రారంభించడం జరిగినదని డిపో మేనేజర్ అబ్దుల్ సలాం తెలిపారు ఈ డ్రైవింగ్ స్కూల్ నందు ఇప్పటివర కు 4 బ్యాచ్ లు శిక్షణ పూర్తి చేసుకుని, 5 బ్యాచ్ శిక్షణలో వున్నారని తెలిపారు. మరి కొద్ది రోజులలో 5వ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకొని ఆరవ బ్యాచ్ కొరకు అడ్మిషన్స్ ప్రారంభిస్తున్నాము కావున శిక్షణ పొందుట కొరకు మీ యొక్క పేరు నమోదు చేయించు కోవలసినదిగా కోరుచున్నాము సీట్లు పరిమితం ఒక్కొక్క బ్యాచ్ కి 16 మంది మాత్రమే మా డ్రైవింగ్ స్కూల్ యొక్క ప్రత్యేకతలు ప్రతిరోజు ఒక గంట వాహనం యొక్క వివిధ భాగాల గురించి వాటి పనితీరు గురించి వివిధ రకాల రోడ్ల గురించి రోడ్ల పైన ఉండే పెయింటింగ్ మార్కుల గురించి రోడ్ల ప్రక్కన ఉండే సైన్ బోర్డులను గురించి రోడ్ల ప్రక్కన ఉండే సిగ్నల్ బోర్డుల గురించి సవివరంగా చెప్పబడును అలాగే ప్రతిరోజు ప్రాక్టికల్ గా ప్రతి ఒక్కరిచేత పదిహేను కిలోమీటర్లు బస్సును నడిపించబడున మావద్ద వీడియో విజువల్స్ ద్వారా ప్రమాదాలు జరిగే తీరు చూయించి వాటి నివారణ కొరకు సవివరంగా చెప్పబడును అలాగే మా గ్యారేజీ నందు సుదీర్ఘ అనుభవం కలిగిన మెకానిక్ లచే వాహనం యొక్క విడిభాగాలు అన్ని చూపిస్తూ వాటి యొక్క పనితీరు గురించి సవివరంగా చెప్ప బడునని అన్నారు. ఘాట్ రోడ్ నందు ఎటువంటి భయం లేకుండా నడుపుటకు కొండవీడు ఘాట్ రోడ్డు నందు మరియు కోటప్పకొండ ఘాట్ రోడ్డు నందు వారి చేత స్వయంగా నడిపించబడున ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి అలాగే బస్టాండు నందు విద్యార్థులకు బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేయడమైనది 15 సంవత్సరాలలోపు బాలికలకు ఉచితంగా బస్సు పాసులు ఇచ్చెదరు మరియు నరసరావుపేట డిపో కార్గో సర్వీస్ ద్వారా అన్ని జిల్లా కేంద్రాలు తో పాటు తిరుపతి విజయవాడ రాజమండ్రి నగరాలకు డోర్ డెలివరీ సర్వీసును అతి తక్కువ రుసుముతో ఏర్పాటు చేయడమైనది ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డిపో మేనేజర్ అబ్దుల్ సలాం తెలిపారు నరసరావుపేట

ఎండిపోతున్న పంట పొలాలకు నీరు అందించడండి: టిడిపి నేతల డిమాండ్

కోడూరు:సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: కోడూరు మండలం మందపాకల గ్రామ సమీపంలో ఉన్న 3,4,5 వ నెంబర్ల కాల్వల క్రింద నీరు అందక ఎండుతున్న పంటపొలాలను టిడిపి నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నా అన్ని ప్రాజెక్టులలో నిండుకుండలా నీరు ప్రవహిస్తున్నా కోట్ల రూపాయలతో పంట కాలువల ఆధునీకరణ పనులు చేసినప్పటికీ రైతులకు నీటి కష్టాల తిప్పలు తప్పడం లేదని అధికార పార్టీ నేతల తీరును ఎద్దేవా చేశారు. దిగువ ప్రాంతానికి సక్రమమైన పద్ధతిలో నీరు అందించడంలో స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ నేతలు ఆరోపించారు. అధికారుల అలసత్వం వల్ల లక్షల క్యూసెక్కులు నీరు సముద్రం పాలవుతున్నాయని ఆ నీటిని కాలువల ద్వారా పంట పొలాలకు ఎందుకు అందించలేకపోతున్నారు అంటూ ప్రశ్నించారు. ఈ విషయంపై స్థానిక రైతులు మాట్లాడుతూ.. నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని కనీసం ఆయిల్ ఇంజన్లతో నీరు తోడు కుందామన్నా పంట కాలువ లో కూడా చుక్క నీరు లేదని సంబంధిత ఇరిగేషన్ జెఇ కి తెలియ చేసినప్పటికీ వారు తమ సమస్యలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దిగువ ప్రాంత రైతులకు పంట నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల మాజీ జెడ్పిటిసి బండే శ్రీనివాసరావు, మాజీ డి సి చైర్మన్ పాలేటి జగన్ మోహన్ రావు, మాజీ డి సి వైస్ చైర్మన్ కాగిత రామారావు,అవనిగడ్డ నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు బావి రెడ్డి వెంకటేశ్వరరావు, భావదేవపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ చింతల రమేష్, బొడ్డు వెంకన్న, మేకా రమేష్, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్ రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్మోహనరెడ్డి: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 18: రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం అభివృద్ధికి సీఎం జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. గురువారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని హైదరాబాద్ కు చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో సీనియర్ ప్రొఫెషనల్ శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేట్ రంగంలో ఐటీ ప్రొఫెషనల్ గా 30 ఏళ్ళ పాటు పనిచేశానని చెప్పారు. అమెరికాలో కూడా వివిధ హోదాల్లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. పలు ఇంటర్నేషనల్ మ్యాగ్ జైన్స్ లో ఐటీ రంగంలో క్వాలిటీని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అనేక కథనాలు రాయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఐటీ రంగం అభివృద్ధికి విశేష కృషి జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు ప్రైవేట్ రంగంలో మాత్రమే పనిచేశానని, ప్రభుత్వ రంగంలోనూ పనిచేయాలనే ఆసక్తితో ఉన్నానని తెలిపారు. తన అర్హతలను పరిశీలించి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ఐటీ ప్రొఫెషనల్ గా 30 ఏళ్ళ పాటు పనిచేసిన శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐటీ రంగం అభివృద్ధి కోసం పనిచేయడానికి ఆసక్తి చూపడం అభినందనీయమని చెప్పారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. సంబంధిత మంత్రిని కలవాలని సూచించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి, బెంగళూరు సమీపంలోని మూడు ప్రాంతాల్లో మూడు ఐటీ కాన్సెప్ట్ సిటీలను ఏర్పాటు చేయడంపై సీఎం జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. అన్ని సదుపాయాలు, అత్యున్నత ప్రమాణాలతో ఈ కాన్సెప్ట్ సిటీల అభివృద్ధి జరుగుతుందన్నారు. జాతీయ రహదారులు, విమానాశ్రయాలు కూడా అందుబాటులోనే ఉంటాయన్నారు. ప్రపంచస్థాయి మౌలిక వసతులను చూసి ఇక్కడకు వచ్చేందుకు ఆసక్తి చూపే ఐటీ కంపెనీలకు వేగంగా అనుమతులు వస్తాయన్నారు. తద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కల్పన జరుగుతుందని చెప్పారు. వచ్చే మూడేళ్ళలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించడం వల్ల రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇంటర్నెట్ నెట్ వర్క్ బలంగా లేకపోతే అనుకున్న లక్ష్యాలను చేరలేమనే ఆలోచనలో సీఎం జగన్మోహనరెడ్డి ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలన్నీ ఇంటర్నెట్ తో అనుసంధానం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, నాయకులు కొల్లి విజయ్, చుండూరి శేఖర్, మాజీ కౌన్సిలర్ మల్లిపూడి శ్రీనివాస చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ లోని పెట్రోలు,డీజిల్ ధరలను జిఎస్టీ పరిధిలోకి తీసుకోవాలి

నవతరం పార్టీనేత డా.గోదా రమేష్ కుమార్ డిమాండ్

నరసరావుపేట, సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: రేపు లక్నోలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ లోని పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే అంశంపై చర్చ లో ఆంధ్రప్రదేశ్ లోని పెట్రోలు,డీజిల్ ధరలను తప్పనిసరిగా తీసుకోవాలని కేంద్ర జీఎస్టీ మండలిని కోరుతున్నట్లు నవతరం పార్టీ నాయకులు డా.గోదా రమేష్ కుమార్ అన్నారు. గురువారం నరసరావుపేటలోని జరిగిన మీడియా సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ ధరలు వస్తే సామాన్యులకు ఊరట కలుగుతుందని 30 శాతం మేర ధరలు తగ్గే అవకాశం ఉందని ప్రస్తుతం 107 రూపాయలుగా ఉన్న లీటర్ పెట్రోల్ జీఎస్టీ పరిధిలోకి వస్తే 70 నుంచి 80 రూపాయలకు చేరే అవకాశం ఉందని సామాన్యులు సైతం పెట్రోలు,డీజిల్ వాడకంలో ఇబ్బందులు పడకుండా ఉంటారని జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ ను తెచ్చే అంశంపై రాష్ట్రాల్లో తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం పన్నుల రూపేణ ఆదాయం తగ్గుతుందన్నది రాష్ట్రాల భయమని తెలంగాణకు దీనివల్ల రూ. రెండున్నర వేల కోట్లు కోల్పోయే అవకాశం ఉందని 20 నెలల తర్వాత జీఎస్టీ కౌన్సిల్ ప్రత్యక్ష పద్ధతిలో సమావేశం జరుగుతున్నందున జీఎస్టీ మండలి ఏం నిర్ణయం తీసుకుంటుందనేదానిపై అందరం ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నామని ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు భగ్గుమంటున్నాయని కేంద్రంపై వివిధ రాష్ట్రాలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని దీంతో జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్ , డీజిల్ ను తెచ్చే అంశంపై కసరత్తు జరుగుతోందని 17వ తేదీన జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్ జరగనున్నదని ఈ సమావేశంలో మన రాష్ట్రంలో ఉన్న పెట్రోలు,డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోనికి తెచ్చే నిర్ణయం సామాన్యులకు ఊరట లభిస్తుందని,జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ వస్తే.. ప్రస్తుతం వందకు పైగా ఉన్న ధర 30 శాతం మేరకు తగ్గే అవకాశముందని అంటే లీటర్ పెట్రోల్ 70 రూపాయలకే అందుబాటులోకి వచ్చే అవకాశముందని ఇది సామాన్యులకు ఉపశమనాన్నిస్తుందని ఇదే సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంటే కొన్ని రాష్ట్రాలు తమ ఆదాయాన్ని భారీగా కోల్పోయే అవకాశముందని ఇదే జరిగితే ఒక్క తెలంగాణలో రెండున్నర వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందని మద్యం, పెట్రోల్, డీజిల్ పైన జీఎస్టీతోనే పలు రాష్ట్రాలు ఆదాయం పొందుతుంటాయని ఇప్పుడు కేంద్రం దీన్ని జీఎస్టీ పరిధిలోకి తీసుకొస్తే.. 50-50 శాతం మేరకు జీఎస్టీని కేంద్ర రాష్ట్రాలు పంచుకోవాల్సి ఉంటుందని రాష్ట్రాలకు వచ్చే పన్నుల రూపేణా ఆదాయం తగ్గిపోతుందని దీనిపైన అన్ని రాష్ట్రాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోందని తెలంగాణ ప్రభుత్వం కూడా దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందనిదాదాపు 20 నెలల తర్వాత ఈనెల 17న జీఎస్టీ మండలి సమావేశం ప్రత్యక్ష పద్ధతిలో లక్నోలో జరగబోతోందని కేంద్ర పన్నుతో సహా వ్యాట్ రూపంలో పెట్రోల్, డీజిల్ పై ప్రస్తుతం రిటైల్ విక్రయ ధరలో 50 శాతం పన్నులే ఉంటున్నాయని ఒకవేళ వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకొస్తే గరిష్ఠ పన్ను 28 శాతంతో సహా ఫిక్స్డ్ సర్ఛార్జి ఉండే అవకాశముందని దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు కొంత మేర తగ్గే అవకాశం ఉందని కేంద్రం ప్రస్తుతం లీటర్ పెట్రోల్ పై 32 రూపాయల80 పైసలు, డీజిల్ పై 31 రూపాయల 80 పైసల సుంకం విధిస్తోందని ఈ పన్ను మొత్తం కేంద్ర ఖాతాలోకే వెళుతోందని జీఎస్టీ పరిధిలోకి వస్తే రాష్ట్రాలు, కేంద్రం మధ్య 50-50 నిష్పత్తిలో ఆదాయాలు పంచుకోవాల్సి ఉంటుందని నిరుపేదలకు సైతం పెట్రోలు,డీజిల్ ధరలను అందుబాటులో ఉంచడమే నవతరం పార్టీ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం ఎంఐఎం నాయకులు షేక్ కరిముల్లా మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ పరిధిలోని పెట్రోలు,డీజిల్ ధరలను తీసుకెళ్ళి సామాన్యులకు పెట్రోలు,డీజిల్ ధరలను అందుబాటులోకి తెవాలని కోరారు.

పింఛన్లపై వదంతులు నమ్మవద్దు: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పింఛన్లపై ప్రతిపక్షాలు, పచ్చ మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు గారు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా 60వ డివిజన్ వాంబేకాలనీ ఎఫ్.బ్లాక్ లో నగర కమిషనర్ ప్రసన్న వెంకటేష్ గారు, వైఎస్సార్ సీపీ డివిజన్ కో-ఆర్డినేటర్ బెవర నారాయణతో కలిసి ఆయన పర్యటించారు. గడప గడపకు తిరిగి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. తాగునీరు సరఫరాపై ఎక్కువ ఫిర్యాదులు అందడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బోర్లు మరమ్మతులకు గుర్రై రోజులు గడుస్తున్నా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు మంచినీటి ట్యాంక్ ల సంఖ్య పెంచాలని.. అవి కూడా కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం గౌరవ శాసనసభ్యులు మీడియాతో మాట్లాడారు. పింఛన్లపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. పెన్షన్ల విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ పింఛన్ తొలగించవద్దని గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్రెడ్డి గారు స్పష్టంగా తెలియజేశారన్నారు. కాబట్టి ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. గత తెలుగుదేశం హయాంలో 35 లక్షల మందికే మాత్రమే పింఛన్లు అందేవని.. అది కూడా వెయ్యి చొప్పున రూ.350 కోట్లు మాత్రమే అందజేసేవారన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం 61,46,908 మందికి రూ. 1,497.63 కోట్లు పింఛన్ల రూపంలో అందిస్తోందన్నారు. కరోనా, లాక్డౌన్ సమయంలోనూ పింఛన్ దారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొకూడదనే ఉద్దేశంతో వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకాన్ని యథావిధిగా అమలు చేశామని గుర్తుచేశారు. మరోవైపు వాంబే కాలనీలో ఇళ్ల రిజిస్ట్రేషన్ల సమస్య శాశ్వత పరిష్కారానికి.. త్వరలోనే స్థానిక కమ్యూనిటీ హాల్లో రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని మల్లాది విష్ణు గారు తెలియజేశారు. టౌన్ ప్లానింగ్ మరియు గృహ నిర్మాణ శాఖ సమన్వయంతో మూడు రోజుల పాటు కార్యక్రమాన్ని చేపడతామని హామీనిచ్చారు. జగనన్న ప్రభుత్వంలో డివిజన్ లో 1,806 మందికి వైఎస్సార్ పెన్షన్ కానుక, 2,829 మందికి అమ్మఒడి, 1,313 మందికి ఇళ్ల పట్టాలు, 476 మందికి చేయూత, 126 మందికి కాపునేస్తం, 113 మందికి జగనన్న తోడు, 68 మంది చేదోడు, 202 మందికి వాహనమిత్ర, 416 మందికి విద్యాదీవెన పథకాల రూపంలో లబ్ధి చేకూరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాని, ఇస్మాయిల్, బత్తుల దుర్గారావు, బలగ శ్రీను, హనుమంతు, దుర్గారావు, సుభానీ, వీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓజోన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించిన విద్యార్థులు

ఒంగోలు సెప్టెంబర్ 16 (ప్రజా పాలన) ప్రమాదవశాత్తు గుండ్లకమ్మ వాగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన నాగులుప్పలపాడు మండలం.బి. నిడమానూరు గ్రామం లో గురువారం వెలుగు చూసింది. వివరాల్లో కెళితే. నిడమానూరు గ్రామం,అంబేద్కర్ కాలనీ కి చెందిన యరమాల శ్రీనివాసరావు (50) తన ఎడ్లతో పొలాలను దున్నుతూ. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. యధావిధిగా బుధవారం మధ్యాహ్నం తన ఎద్దులకు మేత కోసేందుకు పొలానికి వెళ్లి. పక్కనే ఉన్న గుళ్ళుకమ్మ వాగులో చేతులు కడుక్కునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీళ్ళలో పడిపోయాడు. గుండ్లకమ్మలో నీరు తాకిడి ఎక్కువగా ఉండటంతో ఈత కొట్టిన ఫలితం లేకుండా పోయింది.ఈ క్రమంలో సదరు మృతుడు శ్రీనివాసరావు గల్లంతయ్యాడు. మృతుడు శ్రీనివాసరావు కుమారుడు పోలయ్య ఫిర్యాదు మేరకు నాగులుప్పలపాడు పోలీసులు కేసు నమోదు చేసి బుధవారం రాత్రంతా గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సై శశి కుమార్ ఆధ్వర్యం లో ఈతగాళ్లను తెప్పించి,గుండ్లకమ్మ వాగులో క్షుణ్ణంగా పరిశీలించారు. ఎట్టకేలకు గురువారం ఉదయాన్నే గల్లంతైన ఎర్రమాల శ్రీనివాసరావు మృతదేహాన్నీ కనిపెట్టారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు గ్రామ సర్పంచ్ వడ్డి ముక్కల శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే బండారు

నరసాపురం, సెప్టెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు నరసాపురం మాజీఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అమరావతిలోని కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో మాధవనాయుడు మాట్లాడుతూ మీరిచ్చిన సహకారంతో ప్రతిక్షణం నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశానని తెలిపారు. జగన్ కు ఒక్కఅవకాశం ఇచ్చి మోసపోయిన ప్రజలు వైసిపి పాలనతో విసిగిపోయారని రాష్ట్రం అభివృద్ధి దిశగా ప్రయాణించాలంటే మళ్లీ మీరే రావాలని రాష్ట ప్రజలు ఏ విధంగా కోరుకుంటున్నారో అలాగే మరింత అభివృద్ధి జరగాలంటే మళ్లీ నేనే రావాలని నియోజవర్గ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమానికే పెద్దపీటని ప్రజలు గుర్తించారని అన్నారు. కొంతమంది పన్నిన ఉచ్చులో చిక్కుకున్నానని సమాచారలోపం వల్ల ప్రస్తుతం ఈ పరిస్థితి వచ్చిందని అధినాయకుడి వివరించానని తెలిపారు. 2024 లో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని మీ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చెయ్యటానికి అహర్నిశలు కృషి చేస్తానని చంద్రబాబుకు తెలిపానని అన్నారు. ఈ సందర్భంగా 2014 లో రాష్ట్ర విభజన జరిగి రాష్ట్రం లోటు బడ్జెట్ లో వున్నాసరే రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసామని మీ నియోజకవర్గంలో ఎంత అభివృద్ధిచేసారో చూస్తూనే తెలుస్తుందని చంద్రబాబునాయుడు అన్నారని పార్టీ కష్టపడి పనిచేసేవారిని విస్మరించిందని, 2024 లో మనగెలుపు తథ్యమని ప్రజలకష్టాలు తొలగి వారికి బంగారు భవిష్యతు ఉందని చంద్రబాబు తెలిపారని అన్నారు. పార్టీ అభివృద్ధిలో చురుగ్గా పాల్గొనాలని చంద్రబాబు అన్నారని మాధవనాయుడు తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో ప్రజలతో మమేక మవుతూ విస్తృత పర్యటనచేస్తానని తెలుపగా చంద్రబాబు అంగీకరించారని మాధవ నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు కింజరాపు అచ్చంనాయుడు పాల్గొన్నారు.

నిరాడంబరాలకు నిలువెత్తు నిదర్శనం శ్రీ వావిలాల

విజయవాడ సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: ఆజన్మాంతం నిరాడంబరాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మహోన్నత వ్యక్తి స్వాతంత్ర సమరయోధులు దివంగత శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.. ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిన శ్రీ వావిలాల సత్తెనపల్లి పట్టణంలో పేరిందేవి, నరసింహం దంపతులకు 1906 సెప్టెంబర్ 17న జన్మించారు. చిన్నతనం నుంచే స్వాతంత్రోద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తుండటం వలన పెద్ద చదువులకు విఘాతం కలిగింది. శ్రీ వావిలాల సత్తెనపల్లిలో ఆంధ్ర పత్రిక విలేకరిగా పనిచేస్తూ 1970-78 మధ్యకాలంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా తొలి అధ్యక్షుడిగా పని చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నర్సాపురం, సెప్టెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమ గోదావరిజిల్లా తెలుగు వార్తాపత్రికల అసోసియేషన్ ఆవిర్భావ సమావేశం గురువారం పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తెలుగు వార్తాపత్రికల అసోసియేషన్ అధ్యక్షుడిగా వి.ఏ.కుమార్, ఉపాధ్యక్షుడిగా శిద్దాని విజయ్ కుమార్, సెక్రటరీగా జొన్నల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి హెచ్ సుమిత్రానందన్, జాయింట్ సెక్రటరీగా బండారు శ్రీనివాసరావు, కోశాధికారిగా ఇంజేటి రాజు, కమిటీ సభ్యులుగా గుబ్బల చెన్నకేశవ, ఓలేటి రవి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వి.ఏ కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ ను త్వరలో జిల్లావ్యాప్తంగా విస్తరింపజేసి ప్రాంతాలవారీగా నూతన కమిటీలను నియమిస్తామని జిల్లా వ్యాప్తంగా నెలకొని ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అర్హులైన పత్రికా విలేకరులకు అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తామని తెలిపారు.

రహదారుల అభివృద్ధి గురించి చర్చించిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

ఏలూరు సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి. : విజయవాడలో ఉన్నతాధికారులను వారి కార్యాలయంలో కలిసి దెందులూరు నియోజకవర్గంలోని పలు రహదారుల అభివృద్ధి గురించి చర్చించిన ఎమ్మెల్యే శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి వెలగపూడిలోని సచివాలయంలో మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , పేర్ని నాని కురసాల కన్నబాబు మేకపాటి గౌతమ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారితో సమావేశమై నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఈ సందర్భంగా మంత్రులు శాసనసభ్యులు వారితో మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుందని అందుకు కారణం మీరు నియోజకవర్గ శాసనసభ్యులు ఉండడమే ఆ నియోజకవర్గానికి పేరు రావడం మన ప్రభుత్వం ఎంత గర్వకారణమన్నారు పలువురు అధికారులు మంత్రివర్యులు దెందులూరు శాసనసభ్యులనుకొఠారు అబ్బయ్య చౌదరి అభినందించారు...

286 సచివాలయంల్లో వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్

నగర పాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : వ్యాక్సిన్ తోనే కరోనా నియంత్రణ సాధ్యమని, నగరంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా వ్యాక్సినేషన్ కార్యక్రమము ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్కరు వ్యాక్సినేషన్ వేయించుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు.. 18 సంవత్సరాలు పైబడి 45 సంవత్సరాల లోపు వారికి కూడా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు.. నగరంలోని మూడు నియోజకవర్గాలలో పరిధిలోని 286 సచివాలయంల్లో వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 42900 కోవిషీల్డ్ / కొవ్యాక్షిన్ మొదటి మరియు రెండోవ డోసులు అందుబాటులో ఉన్నాయన్నారు., కరోనా కట్టడికి వ్యాక్సినేషన్ ఒక్కటే శాశ్వత మార్గమని, యువత సహకరించాలని పిలుపునిచ్చారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోందన్నారు. నగర పరిధిలో 18 సంవత్సరాల పైబడిన వారందరికీ వ్యాక్సినేషన్ అందించాలనే లక్ష్యంతో వార్డ్ సచివాలయాలు మొదటి / రెండోవ డోస్ గా కోవిషిల్డ్ / కొవాక్షిన్ అందిస్తున్నట్లు ఆందరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు.

పరీక్షల వేళ తగు జాగ్రత్తలు పాటించండి: విద్యార్థులకు ప్రభుత్వ సూచన

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ స్కూళ్లు, కళాశాలల్లో పరీక్షలు కొనసాగుతున్న ప్రస్తుత సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కోవిడ్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ జాగ్రత్త వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కాటంనేని భాస్కర్ ఒక ప్రకటనలో సూచించారు. పరీక్ష హాలు, కాలేజ్/స్కూల్ క్యాంపస్లోనూ, ఇతర బహిరంగ ప్రదేశాలలోనూ ప్రతి విద్యార్థీ తన ముక్కు, నోరు మూసి వుండే విధంగా మాస్క్ లు ధరించాలని, ఇతరులనుండి కనీసం 6 అడుగుల భౌతిక దూరం పాటించాలని, తమ చేతులను తరచు శుభ్రపర్చుకోవాలని ఆయన సూచించారు. పరీక్షహాలులోకి ప్రవేశించే సమయంలోనూ, నిష్క్రమించే సమయంలోనూ విద్యార్థులు ఇతరులు నుండి సురక్షిత భౌతక దూరాన్ని పాటించాలన్నారు. కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనలను విద్యార్థులు సమగ్రంగా అవగాహన చేసుకుని పాటించే విధంగా తల్లిదండ్రులు వారిని చైతన్యవంతం చేయాలని ఆయన సూచించారు. కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనల అమలు విషయంలో ఎటువంటి రాజీ పడకుండా స్కూల్ యాజమాన్యాలు తగినవిధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు.

కోవిడ్ వలన మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబాలను ఆదుకోవాలని,జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పరిశ్రమల శాఖామంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డిని జర్నలిస్ట్ మిత్రుల ఆద్వర్యంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం..

ఆరోగ్య శ్రీ భీమా పై అవగాహన కలిగి ఉండాలి

జగ్గయ్యపేటసెప్టెంబర్16(ప్రజాపాలనప్రతినిధి)నేటి పరిస్థితులలో సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్య బీ మా పై అవగాహన కలిగి ఉండాలని స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కె.బి.బి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని సా యిబాబా దేవాలయం వద్ద కరోనా మరియు ఆరోగ్య బీమా పై అవగాహన కలిగించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుకోని పరిస్థితుల్లో ఏమైనా అనారోగ్యం కలిగినపుడు ఆర్థికంగా ఆదు కునేందుకు ఆరోగ్య బీమా ఎంత గానో ఉపయోగకరం గా ఉంటుందన్నారు. భారత దేశ వ్యాప్తంగా స్టార్ హె ల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకి 10 వేలకి పైగా ఆసుపత్రులు టై అప్ అయి ఉన్నాయని, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కం పెనీలో పాలసీ తీసుకున్న వారికి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ఇవ్వటం జరుగుతుందన్నారు. అతి తక్కువ ప్రీమి యం తో ఎక్కువ కవరేజ్ ఇస్తున్నట్లు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రచార రథాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా ప్రజలకు ఇన్సూరెన్స్ మరియు కరోనా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టార్ హె ల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ సీనియర్ ఏరియా మేనేజర్ పా ల సాగర్ కుమార్, అసిస్టెంట్ టెరిటోరి మేనేజర్ వై. అ మరేంద్ర బాబు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నరేష్, సీ నియర్ సేల్స్ మేనేజర్ ఆర్.వి, స్థానిక ఏజెంట్లు తదిత రులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలలో పాల్గొన్న కరణం వెంకటేష్

చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: చీరాల మండలం బోయినవారి పాలెం గ్రామంలో, శ్రీ వరసిద్ధి వినాయకుని పందిరి వద్ద ఏర్పాటు చేసిన పూజా మరియు అన్నదాన కార్యక్రమానికి హాజరై, వైసిపి యువనేత కరణం వెంకటేష్ బాబు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పి ఎ సి ఎస్ చైర్మన్ అధ్యక్షులు, మాజీ ఎంపిటి సి. బోయిన కేశవులు, గ్రామ పెద్దలు, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కరణం వెంకటేష్ కు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మించాల సాంబశివరావు ,కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, గొట్టిపాటి ఎబినేజర్, బోయినవారిపాలెం గ్రామ పెద్దలు, మాజీ ఎంపిటిసి బోయిన కేశవులు, బాపిరాజు,గ్రామ పెద్దలు మరియు నాయకులు పాల్గొన్నారు.

రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి: తెదేపా

కావలి సెప్టెంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి : రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని తెదేపా ఆధ్వర్యంలో గురువారం టీడీపి పార్టీ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ సీతామహాలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లకుంట శ్రీహరినాయుడు ,కావలి నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు కోనం మల్లారెడ్డి , తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని తెలిపారు. రైతు చరిత్రలో ఒక బస్తాకు 14 కేజీలు తీసుకున్న చరిత్ర వీరికే దక్కుతుందని అన్నారు. రైతుల వద్ద నుండి మార్చి ,ఎప్రిల్ లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తే ఇంత వరకు డబ్బులు చెల్లించలేదని అన్నారు. టీడీపి ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలో డబ్బులు ఇవ్వడం జరిగిందని అన్నారు. రైతులకు వ్యవసాయ నిమిత్తం ట్రాక్టర్లు ,పనిముట్లు అందించారని ,వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక పనిముట్లు కూడా అందించిన దాఖలాలు లేవని చెప్పారు. వ్యవసాయం చేయాలంటే భయపడే రోజులు వచ్చాయని వాపోయారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు, గ్రంథి యానాదిశెట్టి , రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి గుంటుపల్లి శ్రీదేవి చౌదరి , మాజీ ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు ,రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య , రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కోసూరు వెంకటేశ్వర్లు , ఆవుల రామకృష్ణ , వాయిల శ్రీను బాబు , చాగంటి వెంకటేశ్వర్లు ,గుర్రం సునీల్ , పొన్నగంటి రవి , పంకు తాతయ్య , పంకు కృష్ణారావు , పనులు సుధాకర్ , సోమయ్య రమణ , నాశిన జాలారావు , పోసిన శ్రీనివాసులు , ఉప్పాల వెంకయ్య , పాటిబండ్ల వెంకటేశ్వర్లు , గోవింద్ ,ఎర్రయ్య , మోర్ల బాలమురళి , బాలకోటయ్య , రావినూతల వెంకటేశ్వర్లు ,కోసూరి సురేష్ ,యం. సుబ్బానాయుడు ,రవి యాదవ్ , యానాదయ్య , మక్కి శ్రీహరి , కోసూరు సుబ్బారావు , కమతం ప్రసాదు , జిల్లా అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసులు రావు , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ ఏగ్సూరి చంద్రశేఖర్ , జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్ రావు ,సీనియర్ నాయకులు గుంటుపల్లి రాజ కుమార్ చౌదరి , గుత్తికొండ కిషోర్ , ఆత్మకూరి నాగరాజు , దావులూరి దేవకుమార్ , మైనంపాటి జగదీష్ , మైనార్టీ సెల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా ,టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు పొన్నపాటి భాస్కర్ , గుండ్లపల్లి శివాజీ ,బుడమగుంట భాస్కర్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్లు తోట వెంకటేశ్వర్లు , హరి ,నిన్న కొల్లు మల్లికార్జున్రెడ్డి ,పల్లపు మోహన్ ,గొట్టిపాటి రాము ,గొట్టిపాటి అశోక్ , గంగినేని సురేంద్ర ,మంకెన లక్ష్మ య్యనాయుడు , ముసునూరు గొట్టిపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

రైతు కోసం తెలుగుదేశం
నేను సైతం
రైతు కోసం
కావలి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో

ఓజోన్ పొర పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలి

పుడమితల్లి బాగుంటేనే మనం బాగుంటాం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

ప్రపంచ ఓజోన్ దినోత్సవం
సెప్టెంబర్-16

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఓజోన్ పొర పరిరక్షణకు ప్రతిఒక్కరూ సామాజిక దృక్పథంతో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్బీఎస్ నగర్ లోని పుచ్చలపల్లి సుందరయ్య ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ అలంపూర్ విజయలక్ష్మి గారితో కలిసి శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతిఒక్కరూ బాధ్యతగా ఒక్కో మొక్కను నాటాలని ఈ సందర్భంగా బాలబాలికలకు ఎమ్మెల్యే సూచించారు. ఆ మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా వారే తీసుకోవాలన్నారు. రిఫ్రిజరేటర్లు, ఏసీలు వంటి ఎలక్ట్రిక్ పరికరాలు వెలువరిస్తున్న కార్బన పదార్థాలు భూతాపాన్ని పెంచుతున్నాయన్నారు. ఫలితంగా పర్యావరణంలో పెనుమార్పులు చోటుచేసుకుంటూ జీవరాశుల మనుగడకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. మరోవైపు ప్లాస్టిక్ ను ఇబ్బడిముబ్బడిగా వాడటం వల్ల జీవ వైవిధ్యం దెబ్బతింటోందన్నారు. అదే తిరుమల కొండపైన ఎక్కడా మనకు ప్లాస్టిక్ కనిపించదన్నారు. కావున ఓజోన్ పొరకు హాని కలిగించే వస్తువుల వాడకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించటం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని మల్లాది విష్ణు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం క్లాప్(క్లీన్ ఆంధ్రప్రదేశ్) కార్యక్రమంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్తతో పాటు హానికర వ్యర్థ పదార్థాలను వేర్వేరుగా సేకరించేందుకు గృహ యజమానులకు 3 రకాల చెత్తడబ్బాలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. దీని వల్ల కాలుష్యాన్ని చాలావరకు నియంత్రించవచ్చని తెలియజేశారు. ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని.. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములయ్యేలా ప్రతినబూనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అర్బన్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరక్టర్ వీరబాబు, నాయకులు అలంపూర్ విజయ్ కుమార్, బోరా బుజ్జి, హైమావతి, రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యాయలు మైనం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మెరుపు దాడులతో సెగలు పుట్టిస్తున్న సెబ్ సి.ఐ.

చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: : ఇటీవల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో(సెబ్), చీరాల సర్కిల్ ఇన్స్పెక్టర్గా సోమయ్య బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్న, అక్రమంగా ఇసుక తరలిస్తున్న,వారికి సెగలు పుడుతూ, కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు, చీరాలరామనగర్ ప్రాంతంలోని నాటు సారా తయారీ స్థావరాలపై, మెరుపుదాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లంఊటను, వారుగుర్తించి పదహారు వందల లీటర్లు ధ్వంసం చేశారు. అలాగే నాటుసారా తయారీకి ఉపయోగించే, ఇతర సామగ్రిని స్వాధీనపరుచుకున్నారు. అంతేగాకుండా తయారైన 20లీటర్ల నాటుసారాను స్వాధీనపరుచుకుని, ముగ్గురుమహిళలను అరెస్టు చేసినట్లు సీఐ సోమయ్య చెప్పారు. దీంతో చీరాల నుండి చిన్నగంజాం మండలంవరకు, అంతేగాక చీరాలపరిధిలోని, ఆయామండలాలలో, నాటుసారా తయారు చేసేవాళ్లు, విక్రయించే వాళ్లు, అక్రమంగా మద్యం విక్రయించే వాళ్లు బెంబేలెత్తిపోతున్నారు. ప్రత్యేకించి సెబ్ సి.ఐ.సోమయ్య బాధ్యతలు స్వీకరించిన కొద్దిరోజుల్లోనే, అటు నాటుసారా తయారీకి, ఇటు అక్రమంగా మద్యాన్ని విక్రయించడానికి భయపడేలా చేస్తున్న తీరుపట్ల, మహిళలు హర్షం వ్యక్తంచేస్తూ సెబ్ సిఐ సోమయ్యకు, తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

మత్స్య కారుల అభ్యున్నతి,వారి అభివృద్ధి యే లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే ఆమంచి

చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: మత్స్య కారుల అభ్యున్నతి,వారి అభివృద్ధి యే లక్ష్యం గా ఎల్లవేళలా కృషి చేస్తున్నానని చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ స్పష్టం చేశారు. వేటపాలెం మండలం, రామచంద్రపురం గ్రామములోని మత్స్యకారులు, సముద్రములో వేటకు వెళ్లి వచ్చిన చేపలను, ప్లాట్ ఫారమ్ పై నిల్వచేసుకొనే స్థలము నిమిత్తం, మూడు ప్లాట్ ఫారమ్ లు ఏర్పాటు చేసేందుకు, ఆయా ప్లాట్ ఫారంల ఏర్పాటు కు ఆమంచి చేతుల మీదుగా భూమి పూజ చేసారు. రాజకీయ ప్రయోజనాల కోసం మత్స్య కారుల మధ్య చిచ్చుపెట్టే నీచ మనస్తత్వం తనది కాదని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నో విపత్తుల సందర్భంగా మత్స్యకారులకు తాను అండగా నిలబడిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా మత్స్యకారులు, ఏ సమస్య వచ్చినా నేరుగా తన ఇంటి తలుపు తట్టవచ్చునని, కృష్ణమోహన్ చెప్పారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ఆమంచి కృష్ణమోహన్ కి, సాదర స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమములో ఆమంచితో పాటు రామచంద్రపురం కాపులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవ్య కేబుల్ రిపోర్టర్ సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఆమంచి

చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: వేటపాలెం మండలం, అక్కాయపాలెం లోని లక్ష్మి పురం కు చెందిన ఇరపని సురేష్ నవ్య కేబుల్ రిపోర్టర్ గా పనిచేస్తూ, ఇటీవల అనారోగ్యముతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పరామర్శించారు. సురేష్ భార్య, ఇద్దరు కుమార్తెలను పరామర్శించి, మీ కుటుంబానికి మేమందరము అన్ని వేళల తోడుగా ఉంటామని, వైస్సార్సీపీ అండగా ఉంటుందని ఆమంచి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమములో ఆమంచి తోపాటు యర్రా శంకర్ , దిడ్ల సుజ్ఞానరావు , బుర్ల శివ , గలాభా వెంకట్రావు, నవ్య కేబుల్ రిపోర్టర్ స్వామినాధ్ ,అన్నమయ్య యాదవ్ మరియు లక్ష్మి పురం గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

కౌన్సిలర్ బాబ్జి, సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆమంచి

చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 16, ప్రజాపాలన ప్రతినిధి: చీరాల పట్టణములోని 1 వ వార్డ్ వైస్సార్సీపీ కౌన్సిలర్ మొగిలి బాబ్జి సోదరుడు , గిరిజన నాయకులు మొగిలి సుధాకర్ , అనారోగ్యంతో మృతి చెందారు. వైసిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సుధాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి, సుధాకర్ పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం మొగిలి బాబ్జిని, మొగిలి.సుధాకర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమములో ఆమంచి తోపాటు కౌన్సిలర్లు పాపిశెట్టి సురేష్ నాయుడు, గుండాల వసంత్, ఉప్పులూరి విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ రెహమాన్ ,గాజుల శ్రీహరి, ఏఎంసీ డైరెక్టర్ కనపర్తి బజ్జిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్ బాబు, మాజీ కౌన్సిలర్ కడలి జగదీష్ , దాసరి శ్రీకాంత్, తుమ్మ శ్రీను, తాండవ కృష్ణ , షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు జాబితాను అందజేత

పెనుగంచిప్రోలుసెప్టెంబర్16(ప్రజాపాలనప్రతినిధి) :పెనుగంచిప్రోలు గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు కలెక్టర్ కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి సూ చనల మేరకు ప్రతి గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ స ర్వేయర్లు వారి యొక్క గ్రామములోని ఆక్షేపణ లేని ప్ర భుత్వ భూముల లో ఉన్న నివాస గృహము లను క్ర మబద్ధీకరణ చేయుటకు గాను పెనుగంచిప్రోలు మం డలము లోని అన్ని గ్రామాలలో గల అభ్యంతరము లే ని ప్రభుత్వ భూముల లో ది 15-10-2019కి ముంద ర నిర్మించుకొని ఉన్న నివాస గృహము లను క్రమబ ద్ధీకరణ చేయుటకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వా రు జి.ఓ ఎం.ఎస్ నెంబర్.225, తేదీ 23-08-2021ను జారీ చేసి ఉన్నారు. ఈ జీవో ప్రకారం రెవెన్యూ సిబ్బం ది మరియు గ్రామ సర్వేయర్లు గ్రామంలో పర్యటించి జీ.వో ఎం.ఎస్ నెంబర్ 225 , తేదీ 23-08-2021 ప్ర కారము అర్హులైన లబ్ధిదారులకు జాబితాను ప్రతిరో జు తాసిల్దార్ వారి కార్యాలయంలో సమర్పించ వల సిందిగా పెనుగంచిప్రోలు తాసిల్దార్ డి.పద్మజ తెలియ జేశారు.

సమ తుల్య ఆహారం తీసుకోవాలి: సీడీపీఓ లక్ష్మీ భార్గవి



పెనుగంచిప్రోలుసెప్టెంబర్16(ప్రజాపాలనప్రతినిధి)అనిగండ్లపాడు గ్రామంలోని హైస్కూల్ నందు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు, ప్రతిరోజు సమ తుల్య ఆహారం తీసుకోవడం వలన రక్తహీనతకు గురి కాకుండా ఉంటారని పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చు అని నందిగామ ప్రాజెక్ట్ ఆఫీసర్ సీడీపీఓ లక్ష్మీ భార్గవి బాలికలకు వివరించ డం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి బాలికలకు బహుమతులు అం దజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం సీడీపీఓ లక్ష్మీ భార్గవి, సూపర్వై జర్ ఎస్ కే కరీం, బేబీ, హెల్త్ సూపర్వైజర్,లు ఏఏ న్ఎం లు, సచివాలయం మహిళా పోలీసులు,ఆశలు, అంగన్వాడి టీచర్లు, హైస్కూల్ హెచ్ఎం, టీచర్స్, అంగనవాడి ఆయాలు మొదలగు వారు పాల్గొన్నారు.

సప్తగిరి ఈసారి మరింత హీరోయిజం..!

కమెడియన్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న పలువురు హీరోలుగా మారి తమ జాతకంను పరీక్షించుకున్నారు. కొందరు సూపర్ హిట్ అవ్వగా కొందరు మాత్రం నిరాశ పర్చారు. కొందరు కొన్నాళ్లు హీరోలుగా ఉండి ఆ తర్వాత మళ్లీ కమెడియన్స్ గా మారారు. ఇక సప్తగిరి విషయానికి వస్తే కమెడియన్ గా ఎన్నో సినిమాలను చేశాడు. ఆయన కామెడీకి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అలాంటి కమెడియన్ హీరోగా ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకులను నవ్వించే ప్రయత్నం చేసి సఫలం అయ్యాడు. తాజాగా మరోసారి సప్తగిరి హీరోగా ఒక సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అయ్యాడు. ఆ సినిమా కు 'గూడుపుఠాణి' అనే టైటిల్ ను ఖరారు చేశారు. త్వరలో ఈ సినిమా విడుదల కాబోతున్న నేపథ్యంలో ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది. ట్రైలర్ లో సప్తగిరి కాస్త కొత్తగా కనిపిస్తున్నాడు. ఇన్ని రోజులు హీరోగా నటించినా కూడా ఆయన కమెడీ చేస్తూ వచ్చాడు. కాని ఈ సినిమాలో మాత్రం ఆయనలోని కామెడీ యాంగిల్ కాకుండా ఆయనలోని హీరోయిజంను ఎక్కువగా చూపించబోతున్నారు. గత సినిమాలతో పోల్చితే ఈ సినిమాలో సప్తగిరి హీరోయిజం ను ఎక్కువగా చూపించబోతున్నట్లుగా చెబుతున్నారు. సప్తగిరి హీరోగా నటించిన గూడుపుఠాణి సినిమాకు గాను కే ఎం కుమార్ దర్శకత్వం వహించాడు. విభిన్నమైన కాన్సెప్ట్ తో ఈ సినిమాను రూపొందించినట్లుగా ట్రైలర్ ను బట్టి అర్థం అవుతోంది. సప్తగిరి ఈ సినిమా కమర్షియల్ హీరోగా పేరు తీసుకు వస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఒక చక్కని ప్రేమ కథను ఇందులో చూపించడంతో పాటు మెల్లగా యాక్షన్ జోనర్ లోకి ఈ సినిమాను దర్శకుడు తీసుకు వెళ్లబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో రఘు కుంచె పోషించిన పాత్ర మరోసారి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈమధ్య కాలంలో రఘు కుంచె విలన్ గా చేసిన సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. అందుకే ఈ సినిమాలో ఆయన ఉండటం వల్ల ఖచ్చితంగా పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. రౌడీగా రఘు కుంచె.. హీరోగా సప్తగిరి కాంబినేషన్ విభిన్నంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. హీరోగా సప్తగిరి ఒక మంచి టర్నింగ్ పాయింట్ గా గూడుపుఠాణి నిలుస్తుందనే నమ్మకంను విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

అవకాశాల కోసం ఆ పని చేయనక్కర్లేదు

సినిమా ఇండస్ట్రీతో పాటు ప్రతి ఇండస్ట్రీలో ప్రతి చోట కూడా ఆడవారిపై లైంగిక వేదింపులు చాలా కామన్ విషయం అనేది కఠిన నిజం. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకున్నా కూడా ఈ విషయం మాత్రం నిజం. అన్ని రంగాల్లోనూ అందరు కాకున్నా కొందరు ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారు.. వారిని లోబర్చుకునేందుకు ప్రయత్నించే వారు చాలా మంది ఉంటారు. సినిమా ఇండస్ట్రీలో కొత్తగా వచ్చే వారిని.. అవకాశాల కోసం ఎదురు చూసే వారిని ట్రాప్ చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అమ్మాయిలు ఇండస్ట్రీలో ఆరంభంలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పుడు స్టార్స్ గా ఉన్న హీరోయిన్స్ కూడా ఒకప్పుడు కాస్టింగ్ కౌచ్ లేదా లైంగిక వేదింపులు ఎదుర్కొన్న వాళ్లే అవ్వడం విశేషం. అందులో కొందరు ఒప్పుంటే కొందరు మాత్రం మాకు అలాంటి ఇబ్బందులు ఏమీ ఎదురు కాలేదు అంటారు. తాజాగా ఈ విషయమై సీనియర్ నటి ఇంద్రజ మాట్లాడారు. ఈమధ్య కాలంలో ఈమె బుల్లి తెరపై తెగ సందడి చేస్తున్నారు. జబర్దస్త్ కు గెస్ట్ జడ్జ్ గా వచ్చిన ఇంద్రజ అందరి మనసులను దోచుకున్నారు. రోజా అవసరం లేదు ఇక ఎప్పటికి ఇంద్రజ కావాలంటూ కొందరు సోషల్ మీడియా ద్వారా కోరుకున్నారు. అంతగా ఆమె ను జనాలు ఆధరించారు. ఆమెకు దక్కిన ఆధరణ నేపథ్యంలో ఆమెను శ్రీదేవి డ్రామా కంపెనీకి పర్మినెంట్ జడ్జ్ గా తీసుకున్నారు. ప్రస్తుతం శ్రీదేవి డ్రామా కంపెనీలో ఆమె చేసే సందడి అంతా ఇంతా కాదు. తాజాగా ఆమె ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రతి ఇండస్ట్రీలో కూడా కాస్టింగ్ కౌచ్ లైంగిక వేదింపులు ఉంటాయని.. అయితే అమ్మాయిలు ధైర్యంగా వాటిని ఎదుర్కొని నిలవాలంటూ ఈ సందర్భంగా ఆమె చెప్పుకొచ్చారు. ఇంకా ఇంద్రజ మాట్లాడుతూ.. అవకాశాల కోసం మనోభావాలను చంపుకుని పని చేయాల్సిన అవసరం లేదు. అలా చేయకుండా కూడా కష్టపడి అవకాశాలు సంపాదించుకోవచ్చు. వేదింపులు ఉన్నాయి అంటూ పారిపోకుండా.. వాటిని ఎదుర్కొని నిలవాల్సి ఉంటుంది. ఎక్కడ అయితే అవకాశం కోసం వెళ్లాలనుకుంటున్నారో అక్కడి మనుషుల గురించి ముందే తెలుసుకుని దానికి తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలి. అవకాశాలు ఇప్పిస్తాను అనగానే వ్యక్తిత్వం చంపుకుని వారు చెప్పిన పని చేయనక్కర్లేదు అంటూ ఈ సందర్భంగా ఆమె చెప్పుకొచ్చింది. క్యాస్టింగ్ కౌచ్ నాకు ఎప్పుడు ఇబ్బంది కాలేదు అని... నా వరకు నేను ప్రతి విషయంలో జాగ్రత్తగా క్లారిటీగా ఉంటూ వచ్చాను. నా వ్యక్తిత్వం కాపాడుకుంటూ వచ్చాను. నాకు కెరీర్ ఆరంభంలో ఎలాంటి చేదు అనుభవాలు తారసపడలేదు. నేను ఇండస్ట్రీలో సెటిల్ అయిన తర్వాత కూడా నన్ను ఏ ఒక్క ప్రముఖులు కూడా ఇబ్బంది పెట్టలేదదంది.

బెల్లంకొండకు జోడీగా బాలీవుడ్ హాటీ!

కందిరీగ ఫేమ్ సంతోష్ శ్రీనివాస్ తో చేసిన అల్లుడు అదుర్స్ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోవడంతో బెల్లంకొండ శ్రీనివాస్ దృష్టి ఛత్రపతి రీమేక్ వైపు మళ్లింది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సక్సెస్ ఫుల్ చిత్రాల దర్శకుడు.. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన చిత్రం ఛత్రపతి . 2005లో వచ్చిన ఈ చిత్రం ప్రభాస్ కెరీర్లో మాసీవ్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు ఇదే చిత్రాన్నిబీటౌన్ లో జయంతిలాల్ గడ రీమేక్ చేస్తున్న విషయం తెలిసిందే. మాస్ చిత్రాల దర్శకుడు వి. వి. వినాయక్ తెరకెక్కిస్తున్న ఈ మూవీతో బెల్లంకొండ శ్రీనివాస్ బాలీవుడ్ లోకి అరంగేట్రం చేస్తున్నారు. ఇదే మూవీతో వివి వినాయక్ బి-టౌన్ లోకి ప్రవేశిస్తున్నారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా సెట్ దెబ్బతినడంతో షూటింగ్ ని చిత్ర బృందం తాత్కాలికంగా వాయిదా వేసింది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి బయటికి వచ్చింది. ఇందులో బెల్లంకొండ సశ్రీనివాస్ కు జోడీగా బాలీవుడ్ హాటీని హీరోయిన్ గా చిత్ర బృందం ఫైనల్ చేసినట్టుగా చెబుతున్నారు. ఈ చిత్రంలో కథానాయికగా బాలీవుడ్ హాటీ నుష్రత్ బరుచాను ఎంపిక చేశారు. ఈ డ్రీమ్ గర్ల్ పై రెండు రోజుల పాటు చిత్రీకరణ జరిపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే మేకర్స్ మాత్రం ఈ వార్తలను అత్యంత రహస్యంగా ఉంచారు. తాజా నివేదికల ప్రకారం ప్యార్ కా పంచనామా 2 .. --సోను కే టిటు కి స్వీటీ లో నుస్రత్ బరుచా నటనను చూసిన తర్వాత వినాయక్ నుష్రత్ ని ఫైనల్ చేయాలని నిర్ణయించుకున్నాడట. బెల్లంకొండ.. నుష్రత్ ఇద్దరి మధ్య తెరపై మంచి కెమిస్ట్రీ పండుతుందని వినాయక్ భావించినట్లు తెలుస్తోంది. వినాయక్ ఇచ్చిన ఈ ఆఫర్ ఆమెకు వచ్చుడంతో నుష్రత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. నుష్రత్ 2010 లో విడుదలైన తాజ్ మహల్ చిత్రం ద్వారా టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. కానీ ఆమె ఎంట్రీని ఎవరూ గుర్తించలేదు. ఇదిలా వుంటే ఛత్రపతి రీమేక్ షూటింగ్ ఈ ఏడాది జూలైలో ప్రారంభమైంది. మేకర్స్ హైదరాబాద్ లో ఒక భారీ సెట్ ను ఏర్పాటు చేసారు. సినిమాలో ప్రధాన భాగాన్ని అక్కడ చిత్రీకరిస్తున్నారు. పెన్ మూవీస్ బ్యానర్ పై జయంతిలాల్ గడ ఈ ప్రాజెక్ట్ ను నిర్మిస్తున్నారు.

ప్రభాస్ కు కోపం తెప్పించిన హీరోయిన్

టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా ప్రభాస్ కు సౌమ్యుడు అనే పేరు ఉంది. అందరితో మంచిగా ఉండే వ్యక్తిత్వం ఆయనది. అలాంటి వ్యక్తికి కోపం రావడం అంటే చాలా అరుదు. ప్రభాస్ కోపంను సినిమాల్లోనే చూస్తాం కాని నిజ జీవితంలో చూడము అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అలాంటి ప్రభాస్ కు ఒక హీరోయిన్ కోపం తెప్పించింది. ఆమె వల్ల సినిమా షూటింగ్ షెడ్యూల్ చెడి పోయింది. అది కూడా ఫారిన్ షెడ్యూల్ చెడిపోవడం వల్ల ప్రభాస్ కు కోపం వచ్చింది. పదుల సంఖ్యల మంది ఫారిన్ వెళ్లి అక్కడ ఆమె కోసం వెయిట్ చేస్తున్నారు. రోజుకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అలాంటి సమయంలో షూటింగ్ కు అంతరాయం కలిగించేలా ఆమె వ్యవహరించింది అంటూ ప్రభాస్ చాలా కోపంగా ఉన్నాడట. అప్పటి నుండి ఆమెతో సరిగా మాట్లాడక పోవడంతో పాటు ఆమెతో కాంబినేషన్ సన్నివేశాలను కూడా ప్రభాస్ ఇష్టపడలేదని వార్తలు వస్తున్నాయి. ప్రభాస్ మొహమాటస్తుడు అవ్వడం వల్ల ఆమె పెట్టిన ఇబ్బందితో చాలా కోపం వచ్చిందని.. దాంతో ఆమెను దూరం పెట్టేలా ప్రయత్నిస్తున్నాడు అంటున్నారు. ఆమెతో రొమాంటిక్ సన్నివేశాలు మరియు లవ్ సన్నివేశాలను కూడా చేసేందుకు చివర్లో నో చెప్పాడట. దాంతో ఆ సన్నివేశాలను కొన్నింటిని వేరు వేరుగా చిత్రీకరించి చివరకు గ్రాఫిక్స్ లో కలిపినట్లుగా యూనిట్ సభ్యులు గుసగుసలాడుకుంటున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయి. ప్రభాస్ మాత్రం దాన్ని తీసుకోలేక పోతున్నాడని.. ఆయన సున్నిత మనసు చాలా గాయ పడటం వల్లే ఆమెను చాలా దూరం పెడుతున్నాడు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఆమెతో ఇకపై నటించక పోవచ్చు అని కూడా అంటున్నారు. ఆ సినిమా ఏంటీ.. ఆ హీరోయిన్ ఎవరు అనేది చాలా మందికి అర్థం అయ్యే ఉంటుంది. ఆ హీరోయిన్ కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా తమిళం మరియు హిందీ భాషల్లో కూడా సినిమాలు చేస్తోంది. వచ్చిన ప్రతి ఆఫర్ ను వదులుకోకుండా ఓకే చెప్పడం వల్ల ఇతర సినిమాలకు డేట్లు ఇచ్చే విషయమై ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ప్లానింగ్ లేకుండా ఆమె సినిమాలకు కమిట్ అవ్వడం వల్లే ఆమె ప్రభాస్ సినిమా షెడ్యూల్ కు చేరుకోలేక పోయిందని పుకార్లు గుప్పుమంటున్నారు. ముందు ముందు అయినా ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఆమె చూసుకుంటుందని ఆశిద్దాం. ఇక ప్రభాస్ సినిమాల విషయానికి వస్తే రాధేశ్యామ్ సినిమా విడుదలకు సిద్దం అయ్యింది. సలార్ మరియు ఆదిపురుష్ లు షూటింగ్ శరవేగంగా జరుపుతున్నారు. ప్రాజెక్ట్ కే సినిమా షూటింగ్ ను మొదలు పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వైపు దిల్ రాజు బ్యానర్ లో ఒక సినిమా.. బాలీవుడ్ దర్శకుడు సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఒక సినిమాను కూడా ప్రభాస్ చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి

"వలిమై" నుంచి మరో సాలిడ్ ట్రీట్ వస్తుందట.!


BAYVIEW PROJECTS
ZEE STUDIOS & BONEY KAPOOR PRESENT
ZEE STUDIOS
AJITH KUMAR IN
VALIMAI
H. VINOTH
NIRAV SHAH YUVAN SHANKAR RAJA
DHILIP SUBBARAYAN K. KADHIR VIJAY VELUKUTTY
SONY MUSIC

కోలీవుడ్ స్టార్ థలా అజిత్ కుమార్ హీరోగా నటించిన లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ చిత్రం "వలిమై". దర్శకుడు హెచ్ వినోత్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్ ఇది. మరి భారీ అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ మరియు ఫస్ట్ సింగిల్, మోషన్ పోస్టర్ అన్నిటికీ కూడా భారీ రెస్పాన్స్ వచ్చింది మరి వీటన్నిటిని మించి రానున్న సాలిడ్ అప్డేట్ ఇంకా గట్టి రీసౌండ్ ఇస్తుందని అని బజ్ వినిపిస్తుంది. అదే ఈ సినిమా మేకింగ్ వీడియోతో అట.. ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ మేకింగ్ వీడియో కట్ ని రెడీ చేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో నయా టాక్. అంతే కాకుండా ఇది మంచి ట్రీట్ కూడా ఇవ్వడం ఖాయం అని తెలుస్తుంది. చాలా గట్టి అవుట్ పుట్ తోనే ఇది రానుందట. అసలే ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ లని పెద్ద మొత్తంలోనే ప్లాన్ చేశారు. మరి ఈ మేకింగ్ వీడియోలో అజిత్ ఎలాంటి సాహసాలు చేసారో చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com